AKANDA BHOOMI RNI : APTEL/2022/84042
అఖండ భూమి
ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక
విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో
అనుభవం ఆసక్తి ఉన్నవారు జిల్లా
ఇన్చార్జిలు నియోజకవర్గం మండల
రిపోర్టర్లుగా కావలెను
పూర్తి వివరాలకు సంప్రదించండి
9441626873 9440912389

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక


శ్రీ శ్రీ శ్రీ పొలతల అక్క దేవతలు

సంపుటి : 02 సంచిక : 288, ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 18-11-2024 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ప్రయోగం సక్సెస్.. చరిత్ర సృష్టించిన భారత్



భారత ఆర్మీ కోసం రూపొందించిన లాంగ్ రేంజ్ హైపర్‌సోనిక్ మిస్సైల్‌ను డీఆర్డీవో విజయవంతంగా పరీక్షించింది.

భారత ఆర్మీ కోసం రూపొందించిన లాంగ్ రేంజ్ హైపర్‌సోనిక్ మిస్సైల్‌ను డీఆర్డీవో విజయవంతంగా పరీక్షించింది. ఒడిశాలోని అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి దీన్ని ప్రయోగించారు.ఈ హైపర్‌సోనిక్ మిస్సైల్ 1,500కు పైగా పేలోడ్‌లను మోసుకెళ్లగలదు. మిగతా 2లో

## ఉక్రెయిన్ పవర్‌గ్రిడ్‌పై రష్యా దాడి..!



ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలపై ఆదివారం రష్యా భారీగా దాడులు చేసింది.

ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలపై ఆదివారం రష్యా భారీగా దాడులు చేసింది. ఓ వైపు శీతాకాలం వస్తుండటంతో పవర్ గ్రిడ్‌ను లక్ష్యంగా చేసుకొని క్షిపణులను ప్రయోగించింది.ఆగస్టు నుంచి ఇప్పటి వరకు జరిగిన అతిపెద్ద దాడి ఇదే. ఈ దాడిలో అది తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. "విద్యుత్తు సరఫరా, ఉత్పత్తి వ్యవస్థలపై దాడులు జరుగుతున్నాయి" మిగతా 2లో

## 'రైతుల కడుపు కొడుతున్న కాంగ్రెస్ సర్కార్'



- తెలంగాణలో ఇద్దరు సీఎంలు
- తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని, ధాన్యం కొనుగోళ్లు సరిగా చేయకుండా నానా కష్టాలకు గురి చేస్తోందని కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు.
- ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు.
- తెలంగాణలో కొనుగోళ్లు సరిగ్గా జరగకపోవడం వల్ల రైతులు నానా అవస్థలు పడుతున్నారని, అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ అనేక చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదని, కేంద్రాలు ప్రారంభమైన ప్రాంతాల్లో కూడా అనేక చోట్ల ఇప్పటికీ కొనుగోళ్లు మొదలు కాలేదని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బండి సంజయ్ అన్నారు.

తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని, ధాన్యం కొనుగోళ్లు సరిగా చేయకుండా నానా కష్టాలకు గురి చేస్తోందని కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు.స్థానికంగా సాయి అనే కార్యకర్త వివాహ కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్ అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. తెలంగాణలో కొనుగోళ్లు సరిగ్గా జరగకపోవడం వల్ల రైతులు నానా అవస్థలు పడుతున్నారని, అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ అనేక చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదని, కేంద్రాలు ప్రారంభమైన ప్రాంతాల్లో కూడా అనేక చోట్ల ఇప్పటికీ కొనుగోళ్లు మొదలు కాలేదని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బండి సంజయ్ అన్నారు. వడ్లు తెచ్చి ఆరబోసుకున్న రైతులు.. తమ పంట అమ్ముడవుతుందో లేదోననే భయానక వాతావరణంలో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.'రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ధాన్యం టార్గెట్ 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే. ఇందులో నవంబర్ 15 వరకు 25 లక్షల మెట్రిక్ టన్నుల మిగతా 2లో

## అధికార లాంఛనాలతో రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు

రామ్మూర్తినాయుడు అంత్యక్రియలు పూర్తి... తమ్ముడ్ని చివరిసారి చూసుకుని చంద్రబాబు భావోద్వేగం

తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ రామ్మూర్తినాయుడు మృతి

స్వగ్రామం నారావారిపల్లెలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

తల్లిదండ్రుల అంతిమ సంస్కారాలు నిర్వహించిన చోటే రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు నిర్వహించారు

సినీనటుడు మోహన్‌బాబు, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు నివాళులర్పించారు.

అంతకుముందు పలువురు ప్రముఖులు రామ్మూర్తినాయుడి పార్థివదేహానికి నివాళులర్పించారు.

పాడె మోసిన చంద్రబాబు, నారా లోకేశ్

భారీగా తరలి వచ్చిన జనం





తిరుపతి: ఏపీ సీఎం చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఆయన స్వగ్రామం తిరుపతి జిల్లా నారా వారిపల్లెలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, రామ్మూర్తినాయుడి తనయుడు, సినీనటుడు నారా రోహిత్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తల్లిదండ్రుల అంతిమ సంస్కారాలు నిర్వహించిన చోటే రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు నిర్వహించారు.అంతకుముందు పలువురు ప్రముఖులు రామ్మూర్తినాయుడి పార్థివదేహానికి నివాళులర్పించారు. సినీనటుడు మోహన్‌బాబు, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు నివాళులర్పించారు. శనివారం హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రామ్మూర్తి నాయుడు కన్ను మూసిన సంగతి తెలిసిందే.సీఎం చంద్రబాబు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు పూర్తయ్యాయి. స్వగ్రామమైన నారావారిపల్లెలో ఆదివారం నాడు ప్రభుత్వ లాంఛనాల నడుమ అంత్యక్రియలు ముగిశాయి. అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తినాయుడు హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్ర పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. పార్థివదేహాన్ని ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుండి రేణిగుంటకు తీసుకొచ్చి, అక్కడి నుండి రోడ్డు మార్గాన మిగతా 2లో

## అందులో ఏపీకి తీరని అన్యాయం



- ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఏపీకి తీరని అన్యాయం జరగబోతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు.
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు నదుల అనుసంధానం గురించి మాట్లాడుతుంటే... మరోవైపు పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు.
- ఎత్తు తగ్గిస్తే ఆ ప్రాజెక్టు ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు.

విజయవాడ: ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఏపీకి తీరని అన్యాయం జరగబోతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు నదుల అనుసంధానం గురించి మాట్లాడుతుంటే... మరోవైపు పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించే మిగతా 2లో

## మాది సెక్యులర్ పార్టీ



కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ అని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు.

సిద్ధాంతాలు, సమస్యలు, రాజ్యాంగం ఆధారంగానే తమ పార్టీ ఓట్ల కోసం విజ్ఞప్తి చేస్తుందని అన్నారు.

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ అని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. సిద్ధాంతాలు, సమస్యలు, రాజ్యాంగం ఆధారంగానే తమ పార్టీ ఓట్ల కోసం విజ్ఞప్తి చేస్తుందని అన్నారు.ప్రతిపక్షాలు 'ఓటు జిహాద్' సృష్టిస్తున్నాయని మిగతా 2లో

## అప్పుల విషయంలో ప్రభుత్వం బాగా నటిస్తోంది




'లెక్క ఇది.. గుంజీలు ఎవరు తీయాలో ఆలోచించుకో బాబూ?'

ఉద్యోగుల సొమ్ము ఇతర అవసరాలకు వినియోగించారని కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తోందని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు.

అప్పుల లెక్క విషయంలో గత ప్రభుత్వంపై టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు.

టీడీపీ హయాంలో పబ్లిక్ అకౌంట్‌లోని రూ.57,378 కోట్లు ఇతర పర్పస్‌లకు వాడారని, వైయస్ఆర్‌సీపీ హయాంలో ప్రభుత్వ అవసరాలకు వినియోగించిన పబ్లిక్ అకౌంట్ నిధులు రూ.655 కోట్లు మాత్రమేనని బుగ్గన వెల్లడించారు.

ఉద్యోగుల సొమ్ము ఇతర అవసరాలకు వినియోగించారని కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తోందని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు.అప్పుల లెక్క విషయంలో గత ప్రభుత్వంపై టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. టీడీపీ హయాంలో పబ్లిక్ అకౌంట్‌లోని రూ.57,378 కోట్లు ఇతర పర్పస్‌లకు వాడారని, వైయస్ఆర్‌సీపీ హయాంలో మిగతా 2లో

## రికార్డు స్థాయిలో వరి దిగుబడి

తెలంగాణలో వరి దిగుబడి పెరగడంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

కాళేశ్వరం వల్లే తెలంగాణలో వరిసాగు పెరిగిందని బీఆర్ఎస్ చేసిన ప్రచారం తప్పని తేలిపోయిందన్నారు సీఎం రేవంత్.

తెలంగాణ రైతుల ఘనత ఇది అని ప్రశంసలు కురిపించారు.ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

కాళేశ్వరం వల్లే వరిసాగు పెరిగిందన్న బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైంది: రేవంత్ రెడ్డి

వరి ఉత్పత్తిలో చరిత్ర సృష్టించిన తెలంగాణ

కాళేశ్వరంతో సంబంధం లేకుండా రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందన్న రేవంత్

ఇది తెలంగాణరైతుల ఘనత అని కితాబు

మేం 50 వేల కొలువులిచ్చాం.. మీరేమిచ్చారు?



తెలంగాణలో వరి దిగుబడి పెరగడంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రైతుల ఘనత ఇది అని ప్రశంసలు కురిపించారు.ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ కుంగి.. నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకపోయినా.. ఎన్డీఎస్ఏ సూచన మేరకు అన్నారం, సుందిళ్లలో నీటిని నిల్వ చేయకపోయినా.. కాళేశ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందన్నారు. "ఇది తెలంగాణ రైతుల ఘనత.. వారి శ్రమ, చెమట, కష్టం ఫలితం. తెలంగాణ రైతు దేశానికే గర్వకారణం.. ఈ ఘనత సాధించిన మిగతా 2లో


## టీటీడీ ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఈవో శ్యామల రావు ప్రమాణం



- టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఈవో శ్యామల రావు ఇవాళ మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేశారు.
- ఈ మేరకు తిరుమల ఆలయ ప్రాంగణంలోని బంగారు వాకిలి వద్ద శ్యామల రావు తో అదనపు ఈవో వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు.
- ఈ సందర్భంగా ఈవో శ్యామల రావు కు టీటీడీ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఈవో శ్యామల రావు ఇవాళ మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ మేరకు తిరుమల ఆలయ ప్రాంగణంలోని బంగారు వాకిలి వద్ద శ్యామల రావు తో అదనపు ఈవో వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఈవో శ్యామల రావు కు టీటీడీ అధికారులు స్వామి వారి మిగతా 2లో

## ఏపీని వీడని ముసురు.. మరో మూడ్రోజులు వర్షాలే




కొమరిన్ నుంచి నైరుతి బంగాళాఖాతం వరకూ ఉన్న ఉపరితల ద్రోణి ప్రభావం కాస్త తగ్గింది. కానీ.. ఏపీకి మాత్రం మరో మూడ్రోజులు వర్షసూచన ఉన్నట్లు తెలిపింది వాతావరణశాఖ.ఉత్తర కోస్తా, యానాంలలో నేడు అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, ఎల్లుండి మాత్రం వాతావరణం పొడిగా ఉంటుందని తెలిపింది.ఇక రాయలసీమలో నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్నిప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని పేర్కొంది. ఎల్లుండి కూడా ఒకట్రెండు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

## భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్లు



ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నిరుద్యోగులకు సూచించారు.

ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మిగతా 2లో

## ప్రయోగం సక్సెస్.. చరిత్ర సృష్టించిన భారత్



హైదరాబాద్‌లోని అబ్దుల్ కలాం మిస్సైల్ కలాం మిస్సైల్ కాంప్లెక్స్‌లో దీన్ని రూపొందించారు. ఇక ఈ మిస్సైల్ ప్రయోగం సక్సెస్ గురించి ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. "ఒడిషా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మిస్సైల్ స్టేషన్ నుంచి హైపర్ సోనిక్ మిస్సైల్ ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తి చేశాం. దీంతో భారత్ అదిపెద్ద మైలురాయిని విజయవంతంగా చేరుకుంది. ఇది హిస్టారికల్ మూవ్‌మెంట్. సైంటిస్టులను అభినందిస్తున్నాను' అంటూ రాసుకొచ్చారు.భారత్ హైపర్ సోనిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఈ విషయాన్ని ఆదివారం ఉదయం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు."దీర్ఘశ్రేణి హైపర్‌సోనిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించడంతో భారత్ ఓ పెద్ద మైలురాయిని దాటింది. ఈ పరీక్ష ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ ఐలాండ్‌లో జరిగింది. ఈ చారిత్రక ఘట్టంతో అత్యాధునిక మిలిటరీ టెక్నాలజీని సాధించిన అతికొద్ది దేశాల జాబితాలో భారత్ కూడా చేరినట్లైంది" అని ఎక్స్‌లో రక్షణ శాఖ పోస్టు చేసింది. పరీక్షకు సంబంధించిన వీడియోను కూడా జత చేసింది. 1500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఇది ఛేదించగలదు. వివిధ రకాల వార్‌హెడ్‌లను అమర్చేలా దీనిని డిజైన్ చేశారు. సైనిక దళాలకు చెందిన కీలక అధికారులు, శాస్త్రవేత్తల సమక్షంలో ఈ పరీక్ష జరిగింది.

## ఉక్రెయిన్ పవర్‌గ్రిడ్‌పై రష్యా దాడి..!



ఉక్రెయిన్ ఎనర్జీ మంత్రి గెర్మన్ వెల్లడించారు. కీవ్ సహా పలు జిల్లాలు, నగరాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయినట్లు తెలుస్తోంది.మరోవైపు రాజధాని కీవ్‌లో భారీగా పేలుళ్లు వినిపించాయి. ముఖ్యంగా ఇక్కడి సిటీ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకొన్నట్లు తెలుస్తోంది. ఆస్తి ప్రాణ నష్ట వివరాలు ఇంకా తెలియరాలేదు. యుద్ధం కారణంగా ఉక్రెయిన్ అధికారులు కూడా విద్యుత్తు వ్యవస్థకు సంబంధించిన అంశాలను వెల్లడించలేదు. "రష్యా డ్రోన్లు, క్షిపణులతో ఓ అతిపెద్ద దాడిని చేసింది. నిద్రిస్తున్న ప్రజలు, కీలక వసతులను దెబ్బతీయడమే దీని లక్ష్యంగా తెలుస్తోంది" అని ఉక్రెయిన్ అధికారులు పేర్కొన్నారు.రష్యా తాజాగా భారీ దాడి చేయడంతో సరిహద్దుల్లోని పోలాండ్ పూర్తిగా అప్రమత్తమైంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వీలుగా వాయుసేనను సిద్ధం చేసింది.రష్యా, ఉక్రెయిన్‌లలో శీతాకాలం అత్యంత కఠినంగా ఉంటుంది. ఈ సీజన్‌లో ఇళ్లలో వేడి కోసం విద్యుత్తు, గ్యాస్ వంటి వాటిని వినియోగిస్తారు. ఈ సీజన్‌లో ఉక్రెయిన్ పవర్ గ్రిడ్‌ను ధ్వంసం చేయడానికి యత్నించడం గమనార్హం. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు ఇక్కడ వేల మంది ప్రాణాలు తీయగలవు.

## మాది సెక్యులర్ పార్టీ



ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలకు ఆదివారం ఖర్గే కౌంటర్ ఇచ్చారు.తమ పార్టీ రాజ్యాంగాన్ని విశ్వసిస్తుందని అన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్నట్లుగా కులం, విద్య, మతం, వర్ణం, వర్గం మరియు ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా 18సంవత్సరాల వయస్సు నుండి మరణించే వరకు ప్రతి ఒక్కరికీ ఓటు వేసే హక్కు ఉందని అన్నారు. తమ పార్టీ సిద్ధాంతం లౌకికవాదమని, తాము వారికిలా (బిజెపి) గొడవలు సృష్టించమని, దుష్ప్రచారాలు చేయమని, రాజ్యాంగం ప్రకారం ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఖర్గే పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ (ఇసి) నోటీసుపై స్పందిస్తూ.. నోటీసును స్వాగతిస్తున్నామని అన్నారు. నవంబర్ 18లోగా సమాధానం పంపిస్తామని అన్నారు.దేవేంద్ర ఫడ్నవీస్ వ్యాఖ్యలపై ఎన్‌సిపి చీఫ్ శరద్ పవార్ కూడా స్పందించారు. "రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సోయాబీన్, పత్తిధరలు పడిపోతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.విద్యాసంస్థలు పెరుగుతున్నాయి, యువత చదువుకుంటున్నారు కానీ ఉద్యోగాలు లేవు. మహారాష్ట్రలో ఇటువంటి సమస్యలు చాలా ఉన్నాయి. వాటన్నింటినీ పక్కదోవ పట్టిస్తూ.. ఫడ్నవీస్ ఓటు జీహాద్ అనే పదాన్ని ఉపయోగించి మతపరమైన విభేదాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారు" అని పవార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.288 స్థానాలు కలిగిన మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబర్ 20 ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 23న కౌంటింగ్ జరగనుంది.

## అందులో ఏపీకి తీరని అన్యాయం




ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు.ఎత్తు తగ్గిస్తే ఆ ప్రాజెక్టు ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే రూ.25 వేల కోట్లు కేంద్రానికి ఆదా అవుతుందని తెలిపారు. ఎడుమ కాల్వ సామర్థ్యాన్ని తగ్గిస్తున్నారని, నిధులు ఆదా చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని రామకృష్ణ మండిపడ్డారు.సీఎం చంద్రబాబు ఈ అంశంపై క్లారిటీ ఇవ్వడం లేదని, కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా ట్రైబ్యునల్ మొదటి కేటాయింపులు చేసిందన్నారు. విభజన చట్టానికి వ్యతిరేకంగా కేటాయింపులు తగ్గించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపైన అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. పారదర్శకంగా చర్చ జరగాలని సూచించారు. ప్రాజెక్టులపై, నీటి కేటాయింపులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నామని రామకృష్ణ అన్నారు.నవంబర్ 18వ తేదీన నగరాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబుకు వినతి పత్రాలు ఇస్తామన్నారు. వారం రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపడతామని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలపై భారాలు వేయబోమని చెప్పారని.. కానీ ఇప్పుడు విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున 19వ తేదీ నుంచి విద్యుత్ చార్జీల ధరలు తగ్గించాలని నిరసనలు చేపడతామని హెచ్చరించారు. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో పౌర సరఫరాల శాఖ మంత్రి విఫలమయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు ఖాతరు చేసే వారే లేరని అన్నారు. డిసెంబర్ నుంచి ధరలపై ఉద్యమాలు చేపడతామని సీపీఐ రామకృష్ణ హెచ్చరించారు.

## భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్లు

నిరుద్యోగులకు సూచించారు.ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందన్నారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 11 నెలల్లోనే 7 వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. మరో 2322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు, 732 ఫార్మాసిస్ట్(గ్రేడ్ 2) పోస్టులు, 1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు, 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 156 ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు, 45 అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎంఎన్‌జే) పోస్టులు, 24 ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు.భవిష్యత్తులో మరిన్ని పోస్టులకు నోటిఫికేషన్లు వస్తాయని స్పష్టం చేశారు. విద్యార్హతలు, రాతపరీక్షలు ఇతర నిబంధన ప్రకారం పారదర్శకంగా ఈ పోస్టుల భర్తీ జరుగుతుందన్నారు. ఇందులో ఎలాంటి రాజీ లేదని, ఉద్యోగాలు ఇప్పిస్తామని దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు ఇచ్చి, వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు మోసగాళ్ల సమాచారాన్ని అందజేయాలన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు

## గాడ్సేను ప్రేమించే వారికి బాపూ ఘాట్ అభివృద్ధి పట్టదు.

తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ.. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్ట్ పై బీజేపీ నేతలు పూర్తిగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఎవరినీ బలవంతంగా ఇళ్ల నుంచి తరలించబోవడం తెలిపారు.ప్రజలను ఒప్పించి, మెప్పించిన తరువాతే మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం చుడతామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటి వరకు కేవలం సర్వే మాత్రమే కొనసాగిందని అన్నారు. మోడ్‌లో మూసీ పునరుజ్జీవం జరగబోతోందని పేర్కొన్నారు. నిత్యం హైదరాబాద్ గురించి మాట్లాడే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నగరానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. గాడ్సే ను ప్రేమించే బీజేపీ నేతలు బాబూ ఘాట్ ను అభివృద్ధి చేయరని చురకలంటించారు. బస్తీ నిద్రలు చేసిన తరువాతైనా బీజేపీ నేతలు ప్రజల ముందు వాస్తవాలు మాట్లాడాలని ఫైర్ అయ్యారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్ల కూల్చివేతపై ప్రతిపక్షాల దుష్ప్రచారాలను నమ్మొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# అధికార లాంఛనాలతో రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు

నారావారిపల్లెకు తరలించారు. అభిమానులు, ఆప్తులు, బంధుమిత్రులు, నేతలు, ప్రజల సందర్శనార్థం నారావారిపల్లెలోని సీఎం చంద్రబాబు నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు. తమ్ముడ్ని చివరిసారి చూసుకుని చంద్రబాబు భావోద్వేగానికి గురయ్యారు. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నేతలు, సినీ ప్రముఖులు రామ్మూర్తి నాయుడుకి నివాళులర్పించారు. చంద్రబాబు, లోకేశ్, రామ్మూర్తి నాయుడి కుటుంబ సభ్యులు ఇందిర, రోహిత్, గిరీశ్ లను పరామర్శించారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు భారీ జనసందోహం మధ్య రామ్మూర్తి నాయుడి అంతిమయాత్ర ప్రారంభమైంది. రామ్మూర్తి నాయుడుని చివరి చూపు చూసేందుకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. తమ్ముడి పాడెను చంద్రబాబు మోశారు. లోకేశ్ కూడా చిన్నాన్న పాడెను మోశారు. తల్లిదండ్రులు అమ్మణ్ణమ్మ, ఖర్జూరనాయుడు అంత్యక్రియలు జరిగిన ప్రాంతంలోనే ప్రభుత్వ లాంఛనాలతో రామ్మూర్తి నాయుడి అంతిమ సంస్కారాలు చేపట్టారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు ఏపీ ప్రభుత్వ లాంఛనాలతో ముగిశాయి. రామ్మూర్తి నాయుడు కుమారుడు, సినీ హీరో నారా రోహిత్ తన తండ్రి పార్థివదేహానికి కొరివిపెట్టి అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, అనారోగ్య సమస్యలతో హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న ఆయన శనివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. రామ్మూర్తి నాయుడి మృతదేహాన్ని ఆదివారం ఉదయం ప్రత్యేక విమానంలో నారావారిపల్లెకు తరలించిన కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.అంతకుముందు రామ్మూర్తి నాయుడి అంతిమయాత్రలో తమ్ముడి పాడెను సీఎం చంద్రబాబు మోశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కన్నీటిపర్యంతం అయ్యారు. మరోవైపు ఆయన అంతిమయాత్రలో మందకృష్ణ మాదిగ డప్పు కొట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు, సినిమా పరిశ్రమ నుంచి పలువురు సెలబ్రిటీలు, వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. కాగా, రామ్మూర్తి నాయుడు మృతితో కుటుంబ సభ్యులు, టీడీపీ శ్రేణులు, చంద్రబాబు అభిమానులు శోక సంద్రంలో మునిగిపోయారు. అందరూ కలిసి రామ్మూర్తి నాయుడికి కన్నీటి వీడ్కోలు పలికారు.హైదరాబాద్ బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో ఆదివారం ఉదయం రామ్మూర్తి నాయుడి పార్థీవదేహం తిరుపతి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంది. అదే విమానంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర బంధువులు వచ్చారు. అందరూ కలిసి నారావారిపల్లెకు చేరుకున్నారు. అయితే రేణిగుంట విమానాశ్రయం నుంచి చంద్రబాబుతోపాటు మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ సైతం గ్రామానికి చేరుకున్నారు. చంద్రబాబుతోపాటు ఆయన సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మిణి, ఇతర కుటుంబ సభ్యులు సైతం గ్రామానికి వచ్చారు. మరోవైపు రామ్మూర్తి నాయుడు పార్థివదేహానికి పలువురు ప్రజాప్రతినిధులు, సినీ నటులు నివాళులు అర్పించారు.చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, సినీనటులు మోహన్ బాబు, మంచు విష్ణు, రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే చదలవాడ కృష్ణమూర్తి, మహారాష్ట్ర గవర్నర్ సి.రాధాకృష్ణన్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నివాళులు అర్పించారు. రామ్మూర్తి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంతిమయాత్ర చేపట్టి అంత్యక్రియలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు శనివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈరోజు(ఆదివారం) మధ్యాహ్నం నారావారిపల్లెలో అంత్యక్రియలు జరగనున్నాయి. రామ్మూర్తి నాయుడు మృతితో ఆయన కుటుంబ సభ్యులు, టీడీపీ శ్రేణులు, చంద్రబాబు అభిమానులు శోక సంద్రంలో మునిగిపోయారు. అయితే నారా రామ్మూర్తి నాయుడు అంతిమయాత్ర ప్రారంభమైంది. తమ్ముడి పాడెను సీఎం చంద్రబాబు మోస్తున్నారు. ప్రభుత్వ లాంఛనలతో రామ్మూర్తి నాయుడు అంత్య క్రియలు జరపనున్నారు. నారా రోహిత్ తలకొరివి పెట్టనున్నారు. నారావారిపల్లెలోని నారా రామ్మూర్తి నాయుడు అమ్మానాన్నలు సమాధులు ఉన్న చోటే అంతిమ సంస్కారాలు చేయనున్నారు.అంతకుముందు హైదరాబాద్ నుంచి నారావారిపల్లికి రామ్మూర్తి నాయుడు పార్టీవ దేహం చేరుకుంది. స్విమ్స్ అంబులెన్స్‌లో రేణిగుంట విమానాశ్రయం నుంచి నారావారిపల్లికి చేరుకుంది. ఆదివారం ఉదయం బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో రామ్మూర్తి నాయుడు పార్టీవ దేహాన్ని తీసుకుని వచ్చారు. పార్థివ దేహంతో పాటు మంత్రి నారా లోకేష్, ఇతర బంధువులు వచ్చారు. నారావారి పల్లెకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేరుకున్నారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి చంద్రబాబుతో పాటు నారావారిపల్లికి మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ వచ్చారు. చంద్రబాబుతోపాటు ఆయన సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మిణి ఇతర కుటుంబ సభ్యులు వచ్చారు. ఈ రోజు రాత్రి నారావారిపల్లెలోనే చంద్రబాబు ఉండనున్నారు. రేపు తిరిగి ప్రయాణం అయ్యే అవకాశం ఉంది.నారా రామ్మూర్తి నాయుడు పార్థివ దేహానికి పలువురు ప్రజా ప్రతినిధులు సినీ నటులు నివాళు లర్పించారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు,, సినీనటులు మోహన్ బాబు, మంచు విష్ణు, రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే చదలవాడ కృష్ణమూర్తి, మహారాష్ట్ర గవర్నర్ సి.రాధాకృష్ణన్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్. కలికిరి మురళీమోహన్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నివాళులు అర్పించారు. రామ్మూర్తి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మంచి మిత్రున్నీ కోల్పోయా: రాజేంద్రప్రసాద్

నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడుకు సినీ నటులు రాజేంద్రప్రసాద్ నివాళులు అర్పించారు. "మంచి మిత్రుడిని కోల్పోవడం చాలా బాధగా ఉంది. ఉన్నతమైన భావాలు కలిగిన వ్యక్తి రామ్మూర్తి నాయుడు. మేమిద్దరం ఎప్పటినుంచో మంచి స్నేహితులం. మంచి రాజకీయ ఆదర్శ నాయకుడు. రాజకీయంగానే కాకుండా ఆయన మంచి మనసు కలిగిన వ్యక్తి రామ్మూర్తి నాయుడు. ఆయన లేని లోటు కుటుంబానికే కాదు ప్రజలందరికీ తీరని లోటు" అని రాజేంద్రప్రసాద్ తెలిపారు.

అనారోగ్యంతో రామ్మూర్తినాయుడు కన్నుమూత

కాగా. ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు(72) శనివారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఈ నెల 14న హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. రెండు రోజులుగా ఆరోగ్యం విషమించడంతో వైద్యులు వెంటిలేటర్‌పై ఉంచి అత్యాధునిక చికిత్స అందించారు.

# కేసీఆర్ తెలంగాణ తేకపోతే నువ్వా సీట్లో ఉండేవాడివా?

అడ్డుకోలేకపోయింది? కొడంగల్ రైతుల కన్నీటికి ఎందుకు కారణభూతమైంది? అదాని -అంబానీలపై మీ జంగ్ రామన్నపేటలో అదాని ఫ్యాక్టరీకి ద్వారాలు ఎందుకు తెరిచింది? తెలంగాణ కాంగ్రెస్ పాలిత రాష్ట్రమే కదా!ఎందుకు అభ్యంతరం చెప్పలేదు?నేను కొట్టినట్లు చేస్తా.. నువ్వు ఏడ్చినట్లు చేయి అనే ఒప్పందమా? కుమ్మక్కు రాజకీయంలో ఇదో రహస్యమా? రేవంత్ - అదానీలతో వ్యాపార బంధమా? అదాని - అంబానీలపై మీ పోరాటం ఓ బూటకం. తెలంగాణకు కాంగ్రెస్ తరతరాల దరిద్రం" అంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు అరుదైన గౌరవం దక్కింది. కేరళ రాష్ట్రంలోనే అతిపెద్ద ఈవెంట్‌గా పేరున్న 13వ టైకాన్‌కు గౌరవ అతిథిగా ఆహ్వానించారు.ది ఇండస్ ఎంట్రప్రెన్యూర్స్ ఆధ్వర్యంలో డిసెంబర్ 4, 5, 2024 తేదీల్లో కోచిన్‌లోని గ్రాండ్ హయత్ హొటల్‌లో జరుగుతుంది. ఈ టైకాన్‌కు వివిధ రంగాల సీఈఓలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, పరిశ్రమ నిపుణుల వంటి 1,000 మందికి పైగా పాల్గొననున్నారు. ఈ ఏడాది థీమ్, "మిషన్ 2030 - ట్రాన్స్‌ఫార్మింగ్ కేరళ," కేరళ ఆర్థిక వ్యవస్థను ఆధునీకరించేందుకు అవసరమైన ప్రణాళికలను వ్యూహాలను ఈ సదస్సు చర్చించనున్నది. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను అంతం చేస్తామని గత 24 ఏళ్లలో ఎంతో మంది పిచ్చి ప్రేలాపనలు చేశారని.. వారంతా ఎక్కడున్నారో చరిత్రలోకి తొంగిచూస్తే రేవంత్‌రెడ్డికి తెలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ నడుము బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్‌రెడ్డి ఉండేవారా? అని ప్రశ్నించారు. అధికారం, పదవు లు తాత్కాలికం, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవడం ఒక్కటే శాశ్వతమని.. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమని చెప్పారు. శనివారం రాజేంద్ర నగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు మల్లాద్రి నాయుడు, షేక్ అరిఫ్, వారి అనుచరులు తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీ ఆర్ మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "సీఎం రేవంత్‌రెడ్డికి కొన్ని సాంకే తిక సమస్యలు ఉన్నాయి. ఎత్తయిన కుర్చీలు, లేదంటే రెండు కుర్చీలు వేసుకు ని కూర్చుంటున్నారు. ఎత్తయిన కుర్చీలో కూర్చుంటే పెద్దోడివి అయిపోవు రేవంత్‌రెడ్డీ.. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవాలి. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు. బీఆర్ఎస్ అంటే సామాన్య శక్తి కాదు. తెలంగాణ ఏర్పాటు సమయంలో హైదరాబాద్ లోని పలు నియోజకవర్గాల ప్రజల్లో ఉన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ కేసీఆర్ పాలన సాగించారు. అందరినీ కలుపుకొని పోయి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారు. కొందరు ఎమ్మెల్యేలు పదవుల కోసం పార్టీని వదిలిపోయినా.. పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను.

దేవుళ్లను మోసం చేసిన తొలి వ్యక్తి రేవంత్..

సీఎం రేవంత్ రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు ఇస్తా అన్నారు. దాని కోసం రాష్ట్ర రైతాంగం ఎదురుచూస్తోంది. మూడు పంటలకు రైతు భరోసా ఎక్కడ పోయింది. వానాకాలం రైతుబంధు ఇంకా ఖాతాల్లో పడలేదు. మోసపోయామని రైతు లు బాధపడుతున్నారు. 2 లక్షలు రుణమాఫీ చేస్తా మని చెప్పి మోసం చేశావు. రేవంత్ ఏ దేవుడి వద్దకు వెళ్తే అక్కడ ఒట్లు పెట్టారు. మనుషులను మోసం చేసిన వారున్నారు. కానీ దేవుళ్లను మోసం చేసిన తొలి వ్యక్తి రేవంతే. పంద్రాగస్టులోపు రుణమాఫీ అంటివి. ఎగిరెగిరిపడితివి. హరీశ్‌రావుతో సవాల్ చేస్తివి. ఇప్పుడు ఏమైంది రుణమాఫీ? జేపీ దర్గా వద్ద కూడా ఒట్టు పెడితివి. నీ ఒట్లకు మెదక్ చర్చిలో యేసుక్రీస్తు కూడా బాధపడుతున్నాడు.

గాడ్సే వారసుడు గాంధీ విగ్రహం పెడతాడట!

మూసీ గురించి మేం గట్టిగా అడిగితే బాపూఘాట్ వద్ద అతిపెద్ద మహాత్మాగాంధీ విగ్రహాన్ని పెడతామ ని రేవంత్‌రెడ్డి కొత్త పల్లవి ఎత్తుకున్నారు. గాంధీకి విగ్రహాలు ఇష్టం ఉండవని.. అవే డబ్బులతో పేదవాళ్లకు మంచి చేయాలని మహాత్మాగాంధీ మన వడు సూచించారు. కానీ గాడ్సే వారసుడు రేవంత్‌రెడ్డి గాంధీ విగ్రహం పెడతానని అంటున్నారు. మహాత్ముడి విగ్రహాన్ని అడ్డుపెట్టుకొని శిఖండి రాజకీయాలు చేస్తామంటే మంచిది కాదు. ఇచ్చి న హామీలు, సంక్షేమ పథకాలకు పైసలు లేవుగానీ.. మూసీకి రూ.లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తారట. ఆ మూసీ మూటల్లో మీ వాటా ఎంతో చెప్పాలి.

హైదరాబాదీలు మోసపోలేదు..

ఇవాళ హైదరాబాద్ ప్రజల చైతన్యానికి శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ల్లో కొందరు మోసపోయారు. కాంగ్రెస్ వాళ్ల మాట లు, వ్యవహారం తెలుసు కాబట్టి హైదరాబాద్ వాళ్లు మాత్రం మోసపోలేదు. 24 నియోజకవర్గాల్లో చైతన్యాన్ని చూపించి బీఆర్ఎస్‌ను గెలిపించారు. పార్టీ వీడిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పశ్చాత్తాపపడే రోజు వస్తుంది. కార్యకర్తలంతా పార్టీని వెన్నంటే ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల తరఫున కొట్లాడి.. వారి గుండెల్లో శాశ్వతంగా స్థానం సంపాదించుకునే అవకాశం లభిస్తుంది. ఆ అవకాశం కార్తీక్‌రెడ్డికి వచ్చి ంది. ఎంత గట్టిగా ప్రజల్లోకి పోతే.. అంత మేలు జరుగుతుంది"అని కేటీఆర్ పేర్కొన్నారు.

## అప్పుల విషయంలో ప్రభుత్వం బాగా నటిస్తోంది




ప్రభుత్వ అవసరాలకు వినియోగించిన పబ్లిక్ అకౌంట్ నిధులు రూ.655 కోట్లు మాత్రమేనని బుగ్గన వెల్లడించారు.గ్యారెంటీలు, కార్పొరేషన్ అప్పుల విషయంలోనూ టీడీపీ దుష్ప్రచారమే చేస్తోందని బుగ్గన మండిపడ్డారు. టీడీపీ హయాంలో ఏటా అప్పుల వృద్ధి రేటు 22.63% ఉందని, అదే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏటా అప్పుల వృద్ధిరేటు 13.57% మాత్రమేనని స్పష్టం చేశారు. వైయస్ జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలన్నీ డీబీటీ ద్వారానే ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో అకౌంట్లో ఉందని, ఎవరికి ఇచ్చామో బ్యాంక్ రికార్డ్సలో ఉందిన్నారు. ఇక ఇందులో స్కామ్‌కు అవకాశమే లేదన్నారు. అప్పుల లెక్కల విషయంలో కూటమి ప్రభుత్వం బాగా నటిస్తోందని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. బ్యాంక్ అప్పు, ప్రభుత్వం ఇవ్వాల్సింది రెండు అప్పులు డబుల్ ఎంట్రీ చేసి లెక్కలు ఎక్కువ చెబుతున్నారని మండిపడ్డారు. రిజర్వ్ బ్యాంక్ నుండి తీసుకున్న ఓపెన్ మార్కెట్ బారోయింగ్‌లో కూడా ప్రభుత్వం కంటే తక్కువ వడ్డీకే రుణాలు తెచ్చామని బుగ్గన పేర్కొన్నారు.అసెంబ్లీలోనూ కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని.. డీబీటీ ద్వారా అబ్ధిదారులకు లబ్ధి చేకూరితే స్కాం ఎలా జరుగుతుందంటూ చంద్రబాబును ప్రశ్నించారు."రాష్ట్ర అప్పులపై గతంలో ఓ మాట, ఇప్పుడు మరో మాట మాట్లాడుతున్నారు. అబద్దాన్ని నిజం చేయాలని చంద్రబాబు చూస్తున్నారు. 9.56 లక్షల కోట్లు అప్పులున్నాయని.. తవ్వితే ఇంకెన్ని ఉన్నాయో అంటూ చంద్రబాబు మాట్లాడుతున్నారు. తవ్వడానికి ఏముంది? ప్రతి కార్పొరేషన్ మీ చేతిలోనే ఉంది ఆడిట్ జరుగుతాయి కదా?. గుంజీలు ఎవరు తీయాలో మీరే ఆలోచించుకోండి" అని బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు."2014-15లో ఓపెన్ మార్కెట్‌లో ఎక్కువ వడ్డీ పెట్టీ అప్పు తెచ్చుకున్నారు చంద్రబాబు. మాపై అప్పులు ఎక్కువ అయ్యాయని, ఎక్కువ వడ్డీ తో అప్పులు తీసుకున్నారని వైఎస్ జగన్ ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. మాజీ, ప్రస్తుత ఆర్థిక మంత్రికి లెక్కలు అర్థం కావా?" అంటూ బుగ్గన ధ్వజమెత్తారు."2014-19లో ట్రూ అప్ చార్జీలు రూ.6,625 కోట్ల నుంచి 28,717 కోట్లకు పెరిగింది. మా ప్రభుత్వ హయాంలో 2,300 కోట్ల మాత్రమే వినియోగదారులపై భారం వేశాం. తాజాగా 5 నెలల్లోనే రూ.6,770 కోట్లు వినియోగదారులపై భారం మోపారు.

## 'రైతుల కడుపు కొడుతున్న కాంగ్రెస్ సర్కార్'

ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. కానీ 17వ తేదీ వచ్చినా అందులో సగం ప్రొక్యూర్మెంట్ కూడా కాలేదు. దీంతో ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయిన రైతులు 25 శాతం ధాన్యాన్ని బ్రోకర్లకు తక్కువ ధరకు అమ్ముకున్నారు. ఇక కొనుగోళ్లు ప్రారంభమైన చోట కూడా తరుగు, తేమ, తాలు పేర్లు చెప్పి కటింగ్స్ చేస్తున్నారు. తెలంగాణలో రైతుల పరిస్థితి ఇంత దయనీయంగా ఉంది. ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, అధికారంలోకి రాగానే కేవలం సన్నవడ్లకే బోనస్ ఇస్తామని మాట మార్చింది.రాష్ట్రంలో 50 లక్షల మెట్రిక్ టన్నుల సన్నవడ్లున్నాయని, వీటికి బోనస్ ఇస్తామని వ్యవసాయ శాఖా మంత్రి స్వయంగా చెప్పారు. ఈ ధాన్యం పండించిన రైతులకు బోనస్ ఇచ్చేందుకుగానూ రూ.2500 కోట్ల రూపాయలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. కానీ ఇప్పటికీ ఆ బోనస్ ఇవ్వలేదు. ధాన్యానికి రూ.2300 మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా.. ఆ కనీసం మద్దతు ధర కూడా లేకుండా రైతులు దళారులకు రూ.1700, 1800కు అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులు బ్రోకర్లకు ధాన్యాన్ని అమ్ముకుంటుంటే ప్రభుత్వం చూస్తూ కూర్చుంటోంది. దీనివల్ల వాళ్లకు ఇవ్వాల్సిన బోనస్ సొమ్మును నొక్కేయొచ్చని కుట్రపూరితంగా ఆలోచిస్తోంది. రైతుల కడుపు కొడుతోంది' అంటూ బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు.అనంతరం బీఆర్ఎస్ గురించి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ విధ్వంసకర పార్టీ అని, ప్రజల ప్రాణాలతో బీఆర్ఎస్ చెలగాటం ఆడుతోందని, దాడులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని, తెలంగాణలో ఆ పార్టీని నిషేధించాలని అన్నారు.భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నటనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు.సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ అమాయకంగా నటిస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్‌లో అరెస్టులు చేస్తామన్నారని చెప్పారు. భారాస నేతలు కాంగ్రెస్ హైకమాండ్‌ను కలవగానే కాళేశ్వరం కుంభకోణం ఎటు పోయిందో అని ఎద్దేవా చేశారు.'కేటీఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందా? ధరణిలో భారాస నేతలను అరెస్టు చేస్తామన్నారు. దీపావళి ముందు బాంబులు పేలుతాయన్నారు.. సంక్రాంతి కూడా రాబోతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్, భారాస కలిసి నాటకాలు చేస్తున్నాయి. తెలంగాణలో ఇద్దరు సీఎంలు ఉన్నారు.. ఒకరు రేవంత్‌రెడ్డి .. మరొకరు కేటీఆర్. ఫార్ములా-ఈ రేసింగ్‌లో కుంభకోణం జరిగినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. భాజపాను అడ్డుకోవడానికి భారాస, కాంగ్రెస్ డ్రామాలు చేస్తున్నాయి. భారాస విధ్వంసకర పార్టీ.. దాన్ని నిషేధించాలి. అలాంటి పార్టీ నేతలను నియంత్రించాల్సిన బాధ్యత సీఎందే. ఆయన అసమర్థత వల్లే భారాస నేతలు ఇలా వ్యవహరిస్తున్నారు" అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## టీటీడీ ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఈవో శ్యామల రావు ప్రమాణం

తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. అదేవిధంగా ఆయనకు వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు.ఈ సందర్భంగా శ్యామల రావు మాట్లాడుతూ.. టీటీడీ ఈవోగా తనకు అవకాశం కల్పించినందుకు గాను సీఎం చంద్రబాబు కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐదు నెలలుగా టీటీడీ లో అనేక మార్పులు చేశామని పేర్కొన్నారు. అన్న ప్రసాదం నుంచి మొదలు ఐటీ విభాగం వరకు సమూల మార్పులు చేశామని అన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. కొత్త పాలకమండలిలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని శ్యామల రావు అన్నారు.? టీటీడీ ఈవో శ్యామలరావు టీటీడీ ఎక్స్‌అఫీసియో సభ్యుడిగా ఆదివారం ప్రమాణం చేశారు. తిరుమలలోని బంగారు వాకిలి వద్ద అదనపు ఈవో ప్రమాణం ఆయనతో స్వీకారం చేయించారు. అనంతరం ఈవోకు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.ఈవో మాట్లాడుతూ ఎక్స్‌అఫీసియో సభ్యుడిగా అవకాశమిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన ఐదునెలల్లో టీటీడీలో అనేక మార్పులు చేశామని వివరించారు. అన్నప్రసాదాలు, ఐటీ విభాగాల్లో మార్పులకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఇటీవల బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించామని చెప్పారు. కొత్త పాలకమండలిలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు. గాడ్సేను ప్రేమించే వారికి బాపూ ఘాట్ అభివృద్ధి పట్టదు.తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ.. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్ట్ పై బీజేపీ నేతలు పూర్తిగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఎవరినీ బలవంతంగా ఇళ్ల నుంచి తరలించబోవడం తెలిపారు.ప్రజలను ఒప్పించి, మెప్పించిన తరువాతే మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం చుడతామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటి వరకు కేవలం సర్వే మాత్రమే కొనసాగిందని అన్నారు. మోడ్‌లో మూసీ పునరుజ్జీవం జరగబోతోందని పేర్కొన్నారు. నిత్యం హైదరాబాద్ గురించి మాట్లాడే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నగరానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. గాడ్సే ను ప్రేమించే బీజేపీ నేతలు బాబూ ఘాట్ ను అభివృద్ధి చేయరని చురకలంటించారు. బస్తీ నిద్రలు చేసిన తరువాతైనా బీజేపీ నేతలు ప్రజల ముందు వాస్తవాలు మాట్లాడాలని ఫైర్ అయ్యారు.

## అల్లూరి జిల్లాలో వర్షాల భయంతో వరి కోతలు ముమ్మరం



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. నవంబర్ 17.(అఖండ భూమి):** అల్లూరి జిల్లా మన్యం ప్రాంతంలో వివిధ రకాల పంటలు కోత దశకు చేరుకున్నాయి. అయితే ఇటీవల వర్షాలు ఏదో ఒక చోట కురుస్తూనే ఉన్నాయి. దీంతో చేతికి వచ్చే పంటలు వర్షాలు వల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉండటంతో హడావిడిగా కోస్తున్నారు. ఉదయం ఎండ అంతలోనే మబ్బులు రావడంలో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## మూడమంచు శ్రీనివాస్ ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పడమటి బజార్ బూత్ నెంబర్ 28 లో మూడమంచు శ్రీనివాస్ ఆధ్వర్యం లో ఆదివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ అదినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని [illegible] తీసుకున్నారన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలోని ప్రజలకు సభ్యత్వం ద్వారా కలిగే లాభాలను నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు

## రాష్ట్రముఖ్యమంత్రి సోదరుడు నారా రామ్మూర్తి నాయుడుకి ఘన నివాళి

టిడిపి మండల ప్రధాన కార్యదర్శి "తోటా దొరబాబు"



**నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడుక మృతి పట్ల టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రమైన కొయ్యూరులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ నారా రామ్మూర్తి నాయుడు 1994 -99 మధ్య కాలంలో చంద్రగిరి నియోజవర్గం నుండి ఎమ్మెల్యే గెలుపు పొందాలని అన్నారు. అయితే గత కొంతకాలంగా అనారోగ్య కారణాలతో హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటూ మరణించారని తెలిపారు. మేరకు నారా రామ్మూర్తి నాయుడు ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కునిశెట్టి చంద్రరావు, మేడిపోయిన సత్తిబాబు వాసం రాంబాబు పాడి వెంకటేశ్వర్లు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రగడ వారి ఆత్మీయ సమ్మేళనంలో సత్కరించిన ప్రగడ కుటుంబ సభ్యులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం వలసంపేట అనే దార గంగవరం గ్రామ జనసేన నాయకులు ప్రగడ కృష్ణబాబు, కన్నబాబుని ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో నక్కపల్లి మండలం ఉపమాక శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో ప్రగడ కుటుంబ సభ్యులు ఆత్మీయులు బంధువులు కలసి ప్రగడ కృష్ణబాబు ప్రకడ కన్నబాబుని సాలువాతో సత్కరించి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ బాబు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ప్రగడ వారి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా ఈ సంవత్సరం ఉప్మాకలో ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ ఎలమంచి నియోజకవర్గం ఇన్చార్జి మరియు రాష్ట్ర రోడ్లు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకడ నాగేశ్వరరావు విచ్చేసరని వారి వద్ద నుండి 2025 సంవత్సరం ప్రగడ వారి ఆత్మీయ సమ్మేళనం నర్సీపట్నం నియోజవర్గం నాతవరం మండలం తాండవ ప్రాజెక్టు నల్లగొండ అమ్మవారి ప్రాంగణంలో ఏర్పాటు చేయుటకు నిర్ణయించడం జరిగిందని.,ఈ కార్యక్రమానికి ప్రకట కుటుంబ సభ్యులందరూ హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో గల ప్రకట కుటుంబ సభ్యులు హాజరయ్యారని ఆయన కొనియాడారు.

## నువ్వు మంచి డాక్టర్ కావాలి

లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేత...
జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...



**సూర్యాపేట, నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కలెక్టరేట్ కార్యాలయంలో తన ఛాంబర్ నందు మెడికో విద్యార్థిని శిగ గౌతమికి లక్ష చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్, శిగ గౌతమి గురించి పేపర్లలో వచ్చిన విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసి మానవత్వం చాటిన జిల్లా కలెక్టర్. తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమి నిట్ పరీక్ష రాయగా ఎంబిబిఎస్ సీటుకు ఎంపిక అయ్యింది, తల్లిదండ్రి లేకపోయినా తాతా నాయనమ్మ సహకారంతో తను కష్టపడి చదివి మెడిసిన్ సీటు సాధించినందుకు జిల్లా కలెక్టర్ అభినందించారు. ఆమె బాగా చదవాలని మంచి డాక్టర్ అవ్వాలని ఆశయంతో కలెక్టర్ ప్రభుత్వం తరపున ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాగా చదువుకొని మంచి డాక్టర్ గా పేరు పొందాలని ఆశీర్వదించారు.

## గ్రామాలు ఆర్థిక సమృద్ధి సాధించాలి- ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ జిల్లా నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ రూరల్ మండలంలోని ఎన్నికలు జరగని 6 గ్రామపంచాయతీలు అభివృద్ధికి నిధులు లేక కనీసం పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు కూడా చెల్లించలేని స్థితి నెలకొనడంతో ఈ విషయాన్ని శాసనసభలో ప్రస్తావించడం జరిగిందని గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, వార్డు మాజీ సభ్యులు కేపీవి బాలాజీ తదితరులు ఎమ్మెల్యే నానాజీని కృతజ్ఞతగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమణయ్యపేట, వాకలపూడి, వలస పాకల, ఇంద్రపాలెం, చీడిగ, తూరంగి గ్రామాలకు 13 సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయని అన్నారు. కోర్టు వివాదాలే కారణం కాబట్టి న్యాయస్థానంలో వ్యాజ్యం వేసిన కక్షిదారులు ఆయా కేసులను ఉపసంహరించుకుంటే ఎన్నికలు జరిగి ఆర్థిక సంఘం నిధులు విడుదలవుతాయని అన్నారు. ఈ విషయమై ద్వంద్వ వైఖరి ఏమీ లేదని హైకోర్టు తీర్పు ను ప్రభుత్వం గౌరవించి పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుందని అన్నారు. ఆయా గ్రామాలలో ప్రజల కనీస అవసరాలు తీర్చాలంటే నిధులు విడుదల కావాలని అందుకు ఎన్నికలు నిర్వహించడం చాలా ముఖ్యమని నానాజీ తెలిపారు. మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ మేజర్ పంచాయతీలైన ఈ ఆరు గ్రామపంచాయతీలు నిధులు లేక కనీస వసతులను తీర్చలేని స్థితిలో ఉన్నాయని అన్నారు. కనీసం పారిశుధ్య కార్మికులకు జీతాలు కూడా చెల్లించలేని స్థితి నెలకొందని అన్నారు 15వ ఆర్థిక సంఘం నిధులు, స్టాంప్ డ్యూటీ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఇవ్వాల్సిన నిధుల విషయమై శాసనసభలో ప్రస్తావించినందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే నానాజీని సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పితాని రాము, సతీష్ ,అడబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ప్రభుత్వం మంజూరు చేయాలి



ఈ నెల 22న సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన
సిపిఐ పార్టీ మండల కార్యదర్శి "ఇరవాడ దేముడు"


**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అర్హులైన లబ్ధిదారులు అందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మంజూరు చేయాలని ఈ నెల 22న తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతున్నట్లు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఇరవాడ దేముడు అన్నారు. ఆదివారం కృష్ణ దేవి పేట అల్లూరి పార్క్ లో కొయ్యూరు మండల కార్యవర్గ సమావేశం కామ్రేడ్ వియ్యపు నానాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యదర్శి ఇరవాడ దేవుడు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాల తో పాటు ఇల్లు మంజూరు చేసి నూతన ఇల్లుకు 5 లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22న చేపట్టే నిరసన లో మండలంలో అర్హులైన లబ్ధిదారులందరూ తమ వ్యక్తిగతంగా అర్జీలను తీసుకొని మండల కార్యాలయానికి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వంతల లక్ష్మి జిల్లా మహిళా సమైక్య సహాయ కార్యదర్శి రావాణాపల్లి ఎంపీటీసీ ఇరవాడ సత్యవేణి, మండల మహిళా సమైక్య కార్యదర్శి సోదరుల వరలక్ష్మి గిరిజన సమైక్య అధ్యక్షుడు దర్శి సతీష్, గిరిజన సమైక్య మండల కార్యదర్శి పోట్టుకూరి దారమల్లేష్, మండల కార్యవర్గ సభ్యులు ఎం వివి సత్యనారాయణ మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు నేలపు నాయుడు అల్లం అప్పారావు ధోని వరహాలు తదితరులు పాల్గొన్నారు

## పెట్రేగిపోతున్న ఇసుక మాఫియా



మైదాన ప్రాంతానికి అక్రమంగా తరలిపోతున్న ఇసుక..
పట్టించుకొని రెవిన్యూ శాఖ..






**అల్లూరి జిల్లా అనంతగిరి నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మండలంలో గల కాశిపట్నం, చిలకలగడ్డ, పంచాయతీ లో గల జీలుగుపాడు, వెంకయ్యపాలెం పరిసర ప్రాంతాలలో పెట్రేగిపోతున్న ఇసుక మాఫియా మైదాన ప్రాంతాలకు అక్రమంగా తరలిపోతున్న స్థానిక రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ఈ ప్రాంత వాసులు వాపోతున్నారు. అక్రమ ఇసుక రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారనే విమర్శనాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నప్పటికీ అనంతగిరి మండల రెవెన్యూ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం వలన ఇసుక మాఫియా దారులు అధిక ముడుపులు రెవిన్యూ శాఖకు చెల్లిస్తున్నట్లు కొంతమంది స్థానికుల ద్వారా తెలుస్తోంది. అయితే ఇసుక జేసీపీ డోజర్, తో అక్రమంగా తవ్వి నిల్వ చేసి రాత్రింబగలు లేకుండా లారీ, ట్రాక్టర్, లతో అక్రమంగా ఇసుక మైదాన ప్రాంతానికి గిరిజనేతరులు వ్యాపారం సాగిస్తున్నారు, ప్రభుత్వ పరంగా ఎటువంటి ఇసుక రీచ్ లు లేనప్పటికి మైదాన ప్రాంత లారీ యజమానిలు మాత్రం గిరిజన ప్రాంతానికి వచ్చి అడ్డా గోలుగా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారు, కాశిపట్నం, చిలకలగడ్డ,పంచాయతీ ఆయా ప్రాంత చోట మోట రాజకీయగిరిజన నాయకులకు మందు మసాలా ఎరా చూపించి గిరిజనేతరులు కోట్లు రూపాయలు అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత ఉన్నత రెవిన్యూ శాఖ, పంచాయితీ శాఖ అధికారులు స్పందించి అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక రీచ్ పై దాడులు నిర్వహించి అక్రమ ఇసుక రవాణా దారులపై మరియు లారీ, ట్రాక్టర్, లను కేసులు బక్ చేసి శాఖ పరమైన చర్యలు చేపట్టి ఇసుక మాఫియా దారులను అరికట్టాలని గిరిజనులు కోరుతున్నారు, అలాగే ప్రభుత్వ అనుమతులతో అధికారికంగా నిర్మిచే అభివృద్ధి భవనాలకు, గిరిజనులకు ప్రభుత్వం మంజూరు చేసిన పక్క ఇల్లు నిర్మించుకోవడానికిమాత్రం ఇసుక సరఫరా చేయమంటే చేయట్టం లేదనీ అడ్డా గోలుగా ఇసుక అక్రమ రవాణా మైదాన ప్రాంతానికి తరాలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైదాన ప్రాంతంలో ఎక్కువ కిరాయి డబ్బులు వస్తాయని గిరిజన ప్రాంతానికి ఇసుక రవాణా చేస్తే తక్కువ కిరాయి డబ్బులు వస్తాయని గిరిజన ప్రాంతంలో తొలట్టం లేదని ఇది ఇలా ఉండగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇసుక ఉచితంగా తవ్వు కోవ్వచ్చుని చేపిన మాట లారీ, ట్రాక్టర్, యజమానిలు ఇవన్నీ పట్టిచుకోకుండా ఆడింది అట పడింది పాట గా గిరిజనేతరులు గిరిజన ప్రాంతానికి వచ్చి ఇష్ట రాజ్యాంగ ఇసుక అక్రమ రవాణా మైదాన ప్రాంతానికి తరలించి పోతున్న సంబందించిన పంచాయతీ రెవిన్యూశాఖ వి. ఆర్. ఓ.గాని మండల శాఖ అధికారులు గాని వీరి పై దృష్టి పెట్టకపోవడం తో వారి ఆటలు సాగుతున్నాయని ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి అక్రమ ఇసుక మాఫియా దందాపై లేని పక్షాన మండల రెవెన్యూ కార్యాలయంలో నిరసన ఆందోళన కార్యక్రమం చేపడతామని ఈ ప్రాంత గిరిజనులు హెచ్చరిస్తున్నారు.

## స్వాములకు అన్నదానం చేయడం హర్షణీయం

సూర్యాపేట డిఎస్పి రవి
శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా



**సూర్యాపేట నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** శ్రీ ధర్మ శాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో శబరినగర్ లో అన్ని మాలధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న దానం కార్యక్రమాన్ని ఆదివారం నాడు సూర్యాపేట డిఎస్పి రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలభై రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించే అయ్యప్ప స్వాములకు శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని అన్నారు. పవిత్రమైన కార్తీక మాసంలో ఎటువంటి దానం చేసినా పుణ్యం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర సేవాసమితి సభ్యులు యర్రంశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం, అంతటి విజయ్, తోట నర్సయ్య, రాచకొండ కృష్ణ, గొట్టిపర్తి శ్రీకాంత్, ప్రకాష్, దేసోజు నాని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా మూలేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

**ఆలమూరు నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహార గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా మూలేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగినది. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు వేదపండితులు మంత్రోచ్చారణతో ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అఖండ భూమి

సోమవారం 18-11-2024

# సమానత్వాన్ని హరించి వేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం

### రాష్ట్రంలో ప్రజలు ఆశించినంతగా లేని కాంగ్రెస్ పరిపాలన... ప్రజల పక్షాన నిలబడి పాలకులను ప్రశ్నించేది ఎర్రజెండానే... సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి...




**సూర్యాపేట, నవంబర్ 17,(అఖండ బూమి):** రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ కలిగిన సమాన హక్కులను, సమాన విలువలను, సమానత్వాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం హరించి వేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ భవన్లో జరిగిన సిపిఎం టూ టౌన్ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య వైశామ్యాలు సృష్టిస్తూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన సమానత్వాన్ని హరించి వేస్తుందని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మైనార్టీలు,దళితులు,మహిళలపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకుంటున్న బిజెపి ప్రజల సంపదను దోచి సంపన్నులకు కట్టబెడుతుందని అన్నారు.ప్రజల సంపదను దోచుకునే వారిని ఎదిరించి ప్రజల పక్షాన పోరాటం చేసేది ఎర్రజెండా తప్ప మరో జెండా లేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశించిన విధంగా పరిపాలన చేయడం లేదని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఉచిత బస్సు మినహా ఏ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. రైతాంగానికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ సక్రమంగా అమలు చేయలేదని పేర్కొన్నారు. రుణమాఫీ కోసం 30 వేల కోట్లు ఇస్తామని ప్రకటించి 18000 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. రైతులు పండించిన పంటకు బోనస్ ప్రకటిస్తామని చెప్పి మాట తప్పి సన్న వడ్లకు మాత్రమే బోనసిస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఇస్తానన్న 2500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో స్కీం వర్కర్లు వేతనాలు పెంచాలని పోరాటం చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో జాప్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాలలో ప్రజలకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణ ప్రాంత పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డు లేక సంక్షేమ పథకాలు సక్రమంగా పొందలేకపోతున్నారని తెలిపారు. విద్యా వైద్యాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిపించి అందరికీ అందుబాటులోకి తేవాలని పిలుపునిచ్చారు. నయా పైసా ఖర్చు లేకుండా పేదలందరికీ మెరుగైన వైద్యాన్ని అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రంలో మాదిరిగా అందరికీ విద్య ఇండ్లు ఇళ్ల స్థలాలు పెన్షన్స్ వంటి పథకాలను రాష్ట్రస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు, ప్రజల సమస్యలపై నికరంగా పోరాటాలు నిర్వహించేది ఎర్రజెండా తప్ప మరో పార్టీ లేదని అన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీని ప్రతి ఒక్కరూ ఆదరించాలని పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభ సూచికగా ఎర్రజెండాను సిపిఎం సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు అనంతరం సిపిఎం టూ టౌన్ కమిటీ సభ్యులు బోళ్ల వెంకటరెడ్డి పిండిగ నాగమణిల అధ్యక్ష వర్గంగా జరిగిన ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,కోట గోపి,మట్టి పెల్లి సైదులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల రజిత సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బత్తుల వెంకన్న టౌన్ కమిటీ సభ్యులు ఉయ్యాల నగేష్,మోకర్ల వెంకన్న, మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి,కామ్రేడ్ శ్రీనివాస్,కోట సృజన నాయకులు బోళ్ల సోమిరెడ్డి, ఇరుగు వెంకటయ్య,జహీర్ సాబ్, హఫీజ్ బాబు,చిత్రం భద్రమ్మ,సురేష్, రమణ శంబయ తదితరులు పాల్గొన్నారు.

# బొర్రా గృహాలలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలి





**అల్లూరి జిల్లా అనంతగిరి నవంబర్ 17(అఖండ భూమి) :** అనంతగిరి మండలం పర్యాటక కేంద్రమైన బొర్రా గృహాలలలో సందర్శకుల తాకిడి పెరుగుతుండడంతో పార్కింగ్ సమస్యలు పెరుగుతున్నాయి, ఆదివారం బొర్రా పర్యాటక కేంద్రంలో పరిశీలించిన అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు తహశీల్దార్ వి.మాణిక్యం, సందర్శన చేయడం జరిగింది,ఈ సందర్భంగా జడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ బొర్రా గుహలులో సందర్శించే పర్యాటకులు వారి యొక్క వాహనాలు పార్కింగ్ చేయుటకు ఉన్న పార్కింగ్ స్థలాలు తారు రోడ్డుకు ఆనుకుని ఇరువైపులా గతుకులు (గోతులు) ఏర్పాడటంతో వాహనాలు పార్కింగ్ చేయుటకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, టోల్ గేట్ కు ఆనుకుని ఉన్న గోతులు పూడ్చాలని, అలాగే సెల్ టవర్ వైపు పార్కింగ్ స్థలాంలో వెళ్ళే దారిని కూడ గోతులు కప్పాలని టూరిస్టులతో పాటు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. టోల్ గేట్ కు ఆనుకుని ఉన్న ఒక ఎకరం ముప్పై సెంట్లు భూమిని చదును చేయాలని ఆదేశాలు ఉన్న బడ్జెట్ కేటాయించి పార్కింగ్ చేయలేదని పబ్లిక్ డిమాండ్ చేస్తున్నారు. టోల్ గేట్ లో డబ్బులు వసూలు చేస్తున్నారు.వాహనాలు పార్క్ చేయడానికి స్థలం లేదని విధుల్లో ఉన్న పోలీసులతో టూరిస్టులు వాగ్వివాదానికి దిగుతున్నారు, ఘర్షణ వాతావరణం ఏర్పడుతుంది. కాబట్టి బొర్రా గుహలుకు ముందున్న పార్కింగ్ స్థలంలో టాయిలేట్స్ మరుగు దొడ్లు నిర్మించాలని పర్యాటకులు టురెస్ట్ మహిళలు కోరుతున్నారు, పార్కింగ్ స్థలాల సమస్యలతో పాటు ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శ్రీ వి.అభిషేక్ గారికి పిర్యాదు చేయడం జరిగింది. టూరిజం నుండి కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నా సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని పి.ఒ గారికి పిర్యాదు చేయడం జరిగింది, అనంతగిరి ఎంపిడిఓ ఎ.వి.వి.కుమార్ గారికి టోల్ గేట్ కు ఆనుకుని ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని గోతులు పూడ్చాలని పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొర్రా సూపర్ ఎంపిటిసి సురబోయిన.నవీన్ జనసెన మండల అధ్యక్షుడు చిట్టం.మురళి సిపిఎం పార్టీ మండల నాయకుడు గెమ్మల.దేవన్న, జనసెన మండల ఉపాధ్యక్షుడు రమేష్ గిరిజన సంఘం నాయకులు నరాజీ సురేష్ బాబు పాంగి.అర్జున్ వైస్ సర్పంచ్ ఎ.ఎస్.ఐ.వెంకటరావు, హెడ్ కానిస్టేబుల్ వైకుంఠరావు, రాము, పాల్గొన్నారు,

# పాఠశాలలో అసెంబ్లీ సమయానికి రాలేదని విద్యార్థినిలకు జుత్తు కత్త రించిన ప్రిన్సిపాల్

### మన స్థాపన చెంది వెక్కివెక్కి ఏడ్చి క్రింద పడిపోయిన కనికరించని వైనం. మొక్కుబడి ఉందని తెలిపిన పట్టించుకోకుండా జుట్టు కత్తిరింపు. రెండు గంటలపాటు ఎండలో ఆరు బయట నిలబెట్టి తర్వాత విద్యార్థినులపై పైశాచిక శిక్ష.



**జి.మాడుగుల, నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా బాలికగా పాఠశాలలో విద్యార్థుల జుట్టు కత్తిరించి ప్రిన్సిపాల్ వైశాచిక ఆనందాన్ని పొందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. కార్తీక పౌర్ణమి అయినా శుక్రవారం నాడు పాఠశాల విద్యార్థులు తమ కాలకృత్యాలు తీర్చుకొని భక్తిశ్రద్ధలతో పాఠశాలకు హాజరు కావాలని ఉద్దేశంతో ముస్తబు అవుతున్నారు. ఈ సమయంలో పాఠశాల కు నిత్య%శీ% నిర్వహించే అసెంబ్లీ కు ఇంటర్మీడియట్ బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు ఆలస్యంగా రావడంతో ప్రిన్సిపాల్ కు ఆగ్రహం కలిగింది. వెంటనే ప్రిన్సిపాల్ విద్యార్థులను పాఠశాల ప్రాంగణంలో ఎండలో సుమారు రెండు గంటల పాటు నిలబెట్టారు. అప్పటికి తన ఆవేశం చల్లారకపోవడంతో అసెంబ్లీకి రాని విద్యార్థినులలో కొద్ది మంది పై చెయ్యి చేసుకున్నారు. ఉపాధ్యాయురాలు అనే విషయాన్ని విస్మరించి విద్యార్థులపై పైశాచికంగా దాడి చేసి ఆనందాన్ని పొందారు. విద్యార్థుల జుట్టును తను ఇష్టానుసారంగా కత్తిరించి విద్యార్థుల మనోవేదనకు కారకురాలు అయ్యారు. జుత్తు కత్తిరిస్తున్న సమయంలో కొద్దిమంది విద్యార్థులు పాఠశాల చుట్టూ పరిగెడుతున్న వారిని వెంబడించి తన వద్ద ఉన్న కత్తెరతో జుట్టును విచక్షణ రహితంగా కత్తిరించి శిక్ష విధించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఒకరు త నకు మొక్కు ఉందని తనకు జుత్తు కత్తరించవద్దని ఎంత ప్రాధేయ పడ్డ వినిపించుకోకుండా తన కార్యక్రమాన్ని కొనసాగించారు. జుత్తు కత్తిరించిన తర్వాత మనోవేదనను తట్టుకోలేక సొమ్మసిల్లి పడిపోయినప్పటికీ, కనీసం మంచినీళ్లు కూడా సదరు విద్యార్థినికు అందించడానికి ప్రిన్సిపాల్ నిరాకరించారని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులపై అనుచితంగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్ సాయి ప్రసన్న ను తక్షణమే సస్పెండ్ చేసి చట్టపురమైన చర్యలు తీసుకో వాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు.

## రామ్మూర్తి నాయుడు కి నివాళులర్పించిన టిడిపి నాయకులు



**పుల్లల చెరువు నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు మాజీ శాసనసభ్యులు నారా రామ్మూర్తి నాయుడు అకాల మరణం బాధాకరం అని పుల్లలచెరువు మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ అన్నారు. పుల్లల చెరువు ఎన్టీఆర్ సెంటర్ లో రామ్మూర్తి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయన ఆత్మకి శాంతి చేకూర్చాలని పయ్యావుల ప్రసాద్,నాయకులు, కార్యకర్తలు నివాళ్ళు అర్పించారు.నారా వారి కుటుంబ సభ్యులకు పుల్లల చెరువు టీడీపీ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు మరణం టీడీపీ పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు.పేదల గొంతుక పేదల మనిషిగా సీఎం చంద్రబాబుకు సోదరుడిగా.. ప్రతిక్షణం మంచికోసం.. మంచి ప్రభుత్వ ఏర్పాటు కోసం పరితపించిన వ్యక్తి నారా రామ్మూర్తి నాయుడు అని.. అలాంటి వ్యక్తి హఠాత్తుగా కన్నుమూయడం బాధాకరమని ఆయన అన్నారు.1994 నుంచి 1999 వరకు చంద్రగిరి శాసనసభ నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ తరపున రామ్మూర్తి నాయుడు ఎమ్మెల్యేగా పనిచేశారని ఈ సంధర్బంగా ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉప్పల హనుమంతు, మాజీ సర్పంచ్ కిష్టయ్య, బడిపాటి ఆంజనేయులు, స్కూల్ వైస్ చైర్మన్ సుభాని,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అమరవీడు నందమూరి తారకరామారావు విగ్రహంకు భూమి పూజ



**పుల్లలచెరువు నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం ఐటీ వరం గ్రామంలోమహానేత నందమూరి తారకరామారావు విగ్రహం కొరకు భూమి పూజ నిర్వహించడం జరిగింది అంతే కాకుండ అప్పటి ముఖ్యమంత్రిగా ఆయన చేసిన మంచి పనులను పజలకు వివరిస్తూ ఐ. టి వరంలో విగ్రహమ్ కట్టించాలని ముందుకు నడిపుస్తున్న మన యువ నాయకులు ఎంపీటీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొట్ల గోవిందు సీనియర్ నాయకులు పావులూరి మన్నెయ్య సూరబత్తినవెంకటేశ్వర్లు . మాజీ సర్పంచ్ మాగులూరి సామెలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

### జిసిసి చైర్మన్ కిడారి ప్రమాణస్వీకారానికి

# కూటమి నాయకులు తరలి రావాలి

### టిడిపి మండల ప్రధాన కార్యదర్శి “తోట దొరబాబు”



**నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జిసిసి) చైర్మన్ గా అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ సోమవారం విశాఖపట్నం గిరిజన సహకార సంస్థ కేంద్ర కార్యాలయంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీలకు చెందిన నాయకులు తరలి రావాలని మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆదివారంఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండలం నుండి అధిక సంఖ్యలో కూటమి నాయకులు తరలిరావాలని అన్నారు. మాజీ జెడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ హొదాల్లో ఉన్న నాయకులు భారీ ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చి ప్రమాణస్వీకారం విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# రోడ్డు ప్రారంభ పనులు శంకుస్థాపన




అల్లూరి జిల్లా అనంతగిరి నవంబర్ 17 అఖండ భూమి : మండలంలో ఆదివారం నాడు భీంపోలు పంచాయతీ భీమలమ్మ సర్పంచ్ ఆధ్వర్యంలో భీంపోలు నుండి సరియపల్లి వరకు రోడ్డు ప్రారంభ పనులు శంకుస్థాపన కార్యక్రమ కూటమి నాయకులు కార్యకర్తలు సమక్షంలో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమంలో కూటమి పంచాయతీ నాయకులు ఈశ్వర్ రావు, పల్లి. సింహాచలం, మదల. సింహాద్రి, మదల. కన్నయ్య, ఎలుసూరి. జానికేశ్వరావు వార్డ్ మెంబర్ కుమారి, Congrats పాల్గొన్నారు,

## కామారెడ్డి జిల్లాలో ప్రశాంతంగా నిర్వహిస్తున్న గ్రూప్ పరీక్షలు

### ఈ నెల 17, 18 న గ్రూప్ - 3 పరీక్షలు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఈ ఆది,3 పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పూర్తి చేసినట్లు తెలిపారు. 16న సోమవారం మరోసారి రెండు సమయాల్లో పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు నిర్వహించబోతున్న గ్రూప్ - 3 పరీక్షకు కామారెడ్డి పట్టణంలో 20 సెంటర్లలో 8268 మంది అభ్యర్థులు పరీక్ష రాయబోతున్నారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. అందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాను తెలిపారు. ఈ పరీక్షలు నిర్వహణకు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా నోడల్ అధికారిగా, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి పోలీస్ నోడల్ అధికారిగా, డా.కె.విజయ్ కుమార్ రీజనల్ కో ఆర్డినేటర్ గా, డా.వి.శంకరయ్య అసోసియేట్ రీజనల్ కో ఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్నారు. 20 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 21 మంది అబ్జర్వర్లు, ఒక స్పెషల్ అబ్జర్వర్, నలుగురు రూట్ ఆఫీసర్లు, 63 మంది బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు, 360 మంది ఇన్విజిలేటర్లు, జిల్లా యంత్రాంగం నుంచి నలుగురు జాయింట్ రూట్ ఆఫీసర్లు, 10 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్, 93 మంది ఐడెంటిఫికేషన్ అధికారులు, 100 మందికి పైగా పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారు.

**గ్రూప్ 3 పరీక్షకు మూడు పేపర్లు ఉంటాయి.**

**1వ** పేపర్ 17 నవంబర్ 2024 న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 గం ల వరకు.
**2వ** పేపర్ 17 నవంబర్ 2024 న మధ్యాహ్నం 3:00 నుండి 5:30 గం ల వరకు
**3వ** పేపర్ 18 నవంబర్ 2024 న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 గం ల వరకు ఉంటుందని తెలిపారు.

-అభ్యర్థులను పరీక్షా కేంద్రం లోనికి ఉదయం పరీక్షకు 8.30 కు మధ్యాహ్నం పరీక్షకు 1.30 కి అనుమతిస్తారు. కనుక అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని తెలిపారు.

-ఉదయం పరీక్షకు 9:30 కు మధ్యాహ్నం పరీక్షకు 2.30 కు పరీక్షా కేంద్రం గేట్లు మూసి వేస్తారు. తర్వాత ఒక్క నిముషం ఆలస్యమైనా అభ్యర్థులను లోనికి అనుమతించరు.

**అభ్యర్థులకు సూచనలు**

అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికెట్, బ్లాక్/ బ్లు బాల్ పాయింట్ పెన్ తీసుకురావాలి. ఏదేని ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్/ డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డు/ పాన్ కార్డ్/పాస్ పోర్ట్ %వ్షి%.) తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలి. హాల్ టికెట్ పై కలర్ ఫోటో అతికించుకోవాలి. ఒకే హాల్ టికెట్ ను మూడు పరీక్షలకు ఉపయోగించాలి. పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్ లు, క్యాలిక్యులేటర్లు, పర్సులు, ఇతర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు. అభ్యర్థులు చెప్పులు వేసుకొని రావాలి. బూట్లకు అనుమతి లేదు. అభ్యర్థి వివరాలు ముద్రించబడిన %ావీ=% పత్రంపై నలుపు/ నీలం బాల్ పాయింట్ పెన్నుతో బబ్లింగ్ చేయాలి. పరీక్షకు బయోమెట్రిక్ అటెండెన్స్ (వేలి ముద్రలు), ఫోటో తీసుకోవడం ద్వారా హాజరు నమోదు చేస్తారు. చేతి వేళ్ళకు మెహెందీ, టాటూలు పెట్టుకోవద్దు. చేతికి అవి ఉంటే బయోమెట్రిక్ పరికరం హాజరు గుర్తించదు.

-పరీక్ష వేళలో ప్రతీ అరగంటకొకసారి “బెల్” కొట్టిస్తారు. పరీక్ష పూర్తయ్యే వరకు వరకు ఎవరినీ బయటకు వదలరు. పరీక్ష పూర్తయిన తర్వాత అభ్యర్థులు తమ ప్రశ్నాపత్రాలను వెంట తీసుకెళ్లాలి.

# సత్తెమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



**కాట్రేనికోన నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుంకర వెంకటరమణ దంపతులు పూజలు నిర్వహించారు. పండితుల మంత్రోచ్ఛారణ మధ్య అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. తమ పూర్వీకులు పూర్వం నుండి అమ్మవారిని పూజిస్తున్నారని ఈరోజు ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్ట చేయడం ఆనందంగా ఉందని వెంకటరమణ పేర్కొన్నారు. మత్స్య శాఖకార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు, సర్పంచులు గంటి వెంకట సుధాకర్, రంబాల రమేష్, దొమ్మేటి పావని వెంకట్రావు, నాయకులు సంసాని నాగేశ్వరావు, రాజా కాకర్లపూడి తాతాజీ, కంచు స్థంభం సోనీ, గ్రామస్తులు వాసం సత్యనారాయణ, ముత్యాల నరసింహమూర్తి, పసల సాయిబాబు, కోలా నాగేశ్వరరావు, సుంకర సత్యనారాయణ, సుంకర పవిత్ర కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో కవి సమ్మేళనం నిర్వహణ



**కాట్రేనికోన నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, దేశభక్తి గేయాలు, పద్యాల పోటీలను.బాల సుబ్రహ్మణ్యం, çoT.L.N. మూర్తి, శ్రీ చింత రాంబాబు, శ్రీ మల్లాడి శ్రీను పర్యవేక్షణలో గ్రంథాలయ అధికారిని శ్రీమతి కే తులసి లక్ష్మి నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రకటిత పరిచారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 20.11.2024 తేదీన ముగింపు సభా కార్యక్రమం నందు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించబడును.


## ప్రతి సోమవారం జరిగే జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆధార్ కార్డు తప్పనిసరి



కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందుమాధవ్ ఐపియస్.

**కర్నూలు నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదు దారులు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు టు టౌన్ పోలీసుస్టేషన్ , కొత్తపేట దగ్గర గల ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదు దారులు తమతో పాటు తప్పని సరిగా ఆధార్ కార్డు తీసుకురావాలని , జిల్లా ప్రజలు ఇది గమనించి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## టీవీఎన్ మాధవ్ దంపతులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మాజీ శాసనమండలి సభ్యులు మాధవ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు ఆదివారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలం భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ మాధవ దంపతులు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు

## చొప్పెల్ల శ్రీ లక్ష్మి గణపతి సాయిరామ్ ఆలయం వద్ద ఘనంగా అన్నసంతర్పణ





**ఆలమూరు నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామం కొత్తూరు రోడ్ లోని శ్రీ లక్ష్మి గణపతి సాయిరామ్ ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం ఘనంగా భారీ అన్నసంతర్పణ జరిగినది.దాతల సహకారంతోను,భక్తులు ఇచ్చిన విరాళాలతోను ఈ అన్నసంతర్పణ జరిగినది. ఆలయ కమిటీ వారు వచ్చిన వారందరకు వన భోజనాలు వడ్డించారు.మహిళలకు ప్రత్యేకంగా భోజనాల ఏర్పాటు చేసినారు.చొప్పెల్ల మరియు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వేలాదిగా తరలి వచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు.సుమారు 8 వేల మంది అన్న ప్రసాదాలను స్వీకరించారని,ఘనంగా అన్న సంతర్పణ జరగటానికి సహకరించిన దాతలకు,విరాళాలు ఇచ్చిన భక్తులకు,సేవకులకు ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు ఆలయ కమిటీ వారు అన్నారు.

## నాసా సంస్థ ఆధ్వర్యంలో త్రాగునీరు బోరు ప్రారంభం




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం నాతవరం మండలం చిన్న జగ్గంపేట గ్రామంలో నాసా సంస్థ ఆధ్వర్యంలో త్రాగునీరు బోరు ప్రారంభించడం జరిగింది తుని నాసా ఎలమంచిలి నీ లైఫ్ మరియు అమెరికా దేశం నుండి వెల్స్ ఫర్ లైఫ్ డైరెక్టర్ మైక్ వైజర్ బోర్ వెల్స్ ని ప్రారంభించడం జరిగింది నిరుపేదలు గిరిజన గ్రామాలలో త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రాంతాలను ఎంపిక చేసి ఈ బోర్వెల్స్ ఇవ్వడం జరుగుతుందని ఇప్పటివరకు ఈ సంస్థ ద్వారా అనకాపల్లి జిల్లా లో సుమారు వెయ్యి చేతి బోర్లు వేయడం జరిగిందని ఇప్పుడు గుమ్మడి కొండ చిన్న జగ్గంపేట గ్రామాల్లో రెండు బోర్లు వేయడం జరిగిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని న్యూ లైఫ్ సంస్థ డైరెక్టర్ శ్రీ రాజా కులపతి అన్నారు ఈరోజు నుండి ఈ బోర్లని అంకితం చేస్తున్నామని మైక్ మై సన్ అన్నారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా దళిత ప్రగతి ఐక్య సంఘం అధ్యక్షులు కొంద్రు మరిడియ నాసా సమస్త సిబ్బంది వెంకటరత్నం శ్రీను గోపి చిన్న జగ్గంపేట గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బిర్లఐలయ్య



**యాదగిరిగుట్ట మండలం. నవంబర్ 17 (అఖండ భూమి) :** యాదగిరిగుట్ట మండలం. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ్ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన రు ఈ సందర్భంగా. రాజపేట మండలం చెందిన బొందుగుల గ్రామం చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన వారిలో కొమ్ము సంధ్య కళ్యాణ లక్ష్మి. దువ్వాలే ఎల్లమ్మ అబ్దుల్లా మరల సిద్దయ్య. లబ్ధిదారులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో బంధువుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాల్య శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## నైజీరియాలో తెలుగు ప్రవాసి ప్రశంసించిన ప్రధాన మంత్రి.నరేంద్ర మోడీ



**ఆలేరు మండలం. నవంబర్ 17 (అఖండ భూమి) :**విదేశీ గడ్డపై నివసిస్తూ భారతీయ సంస్కృతి పరిరక్షణ కోసం వినూత్నంగా ప్రయత్నిస్తున్న తెలుగు ప్రవాసి యువకుడు ఆలేరు పట్టణానికి చెందిన బిర్కూరి ప్రదీప్నను.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన నైజీరియా పర్యటన సందర్భంగా అభినందించారు ఈ సందర్భంగా ఆలేరు భారతీయ జనతా పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు కమిటీ కి కృష్ణ సముద్రాల శ్రీనివాస్ గుప్త తునికి దశరథ మండల్ పార్టీ అధ్యక్షుడు నందగంగేష్ ఆలేరు పట్టణ ప్రజలుపలువురు హర్ష వ్యక్తం చేశారు.

# బొండం కొత్త వలస రోడ్డు పనులు తక్షణమే పూర్తి చేయాలి

ఆదివాసీ గిరిజన సంఘం మండలం కార్యదర్శి గత్తుం బుజ్జి బాబు డిమాండ్



**అల్లూరి జిల్లా, అరకువేలి, నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు వేలి మండలం బొండం పంచాయతీ,కొలియా గుడా నుండి కొత్త వలస వరకు 2019 సంవత్సరంలో 1 కిలోమీటర్ బీటి రోడ్డు గతంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసింది. దీనికి రాకా కంపెనీ రోడ్డు పనులు చేయడానికి టెండర్ తీసుకొని గతంలో మట్టి, గ్రావెల్ పనులు పూర్తి చేసి సంవత్సరాలు కావస్తున్న రోడ్డు పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగ నిలిపి వేశారు.ఇదే సమస్య మీద గతంలో అనేక సార్లు పాడేరు మీ కోసం కలెక్టర్ కార్యక్రమనికి పిర్యాదు చేయడం జరిగింది. అధికారులకు కలిసిన్న పృడల్ల ఏదో పనులు ప్రారంభించినట్లు రెండు రోజులు మిషన్ పెట్టి మల్లి ఏదో కారణం చెబుతూ వెళ్లి పోతున్నారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్డు మొత్తం గుంతలుగ ఏర్పడి మోటర్ బైక్ లు కూడ నడవలేని విదంగా తయారైంది. అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు అత్యవసర చికిత్స అందించేందుకు హాస్పిటల్ లో తీసుకొని వెళ్ళాలి అన్న అంబులెన్సు రాలేదు, గర్భిణీ స్త్రీ లకు నెల నెల చెకప్ చేయించుకొనుటకు ప్రాథమిక ప్రైమరీ హెల్త్ సెంటర్ కు వెళ్ళాలి అన్న కిలోమీటర్ కాళీ నడక నడిచి వెళ్లి బండి ఎక్కాల్సిన పరిస్థితి ఉంది. రోడ్డు మొత్తం గోతులు ఏర్పడి ఉన్న ప్రమాదం అని తెలిసి కూడ వేరే మార్గం లేక అదే రోడ్డు మార్గంలో రోజు 100 ల వాహనాలు ప్రయాణం చేయాల్సి వస్తుంది.ప్రభుత్వం రోడ్డు మంజూరు చేసిన గుతేదారులు నిర్లక్ష్యం వలన 5 సంవత్సరాల కావస్తున్న కిలోమీటర్ రోడ్డు పూర్తి చేయక పోవడం చాలా దుర్మార్గం ఇప్పటికైనా తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయాలి లేకపోతే చుట్టూ పక్కల గ్రామస్తులతో కలిసి మండల కేంద్రంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం పంచాయతీ నాయకులు టీ. జోషి జి. సత్యరావు జి. రామన్న, కృష్ణ దేవరాజు గ్రామస్తులు రామ్మూర్తి కన్నమ్మ కామేష్ నిలమ్మ చిన్నమ్మి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా పిట్టలదొర కొడుకు చిప్పలదొర

-ఇద్దరు కలిసి లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారు..

-ఆడపడుచు లిక్కర్ సాంప్రదాయం నేర్చుకుంది..

-కేటీఆర్ చెప్పిన అబద్ధాలు నిరూపిస్తా.. లేదంటే రాజకీయాలనుండి తప్పకుంట..

-కేటీఆర్ కు సవాల్ విసిరిన పిసిసి అధికార ప్రతినిధి ఏబి శ్రీనివాస్..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్: 17 (అఖండ భూమి)** ఆర్మూర్. చిల్లర కేటీఆర్ కు రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదని అయ్యా పిట్టలదొర.. కేటీఆర్ చిప్పలదొర అని ఇద్దరు కలిసి లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని పిసిసి అధికార ప్రతినిధి ఏ బి శ్రీనివాస్ ఆరోపించారు. ఆర్మూర్ పట్టణం 17వ. వార్డులోని ఆయన నివాసంలో ఆదివారం పత్రిక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. శనివారం 12 మంది మంత్రులపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఆర్మూర్ అభివృద్ధికి 100 కోట్లు ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన ఘనత కేటీఆర్ దన్నారు. ఒకే కుటుంబంలో నాలుగు ఉద్యోగాలు సాధించి లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారనుకుంటే కెసిఆర్ కుటుంబం అభివృద్ధి చెందిందన్నారు. పెద్ద సార్ కేటీఆర్ ఇంటర్నేషనల్ లో దోచుకుంటే .. చిన్న సార్ మాజీ ఎమ్మెల్యే ఆర్మూర్లో దోచుకున్నాడన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు ఇంతవరకు ఎవరికి ఇండ్లు రాలేదు కానీ జీవన్ మాల్ మాత్రం వచ్చిందన్నారు. సర్పంచులకు బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తే రేవంత్ రెడ్డి సర్పంచులకు దశలవారీగా బకాయిలు చెల్లిస్తామన్నారని. చెల్లించే వరకు ఓపిక లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ. ఉచిత బస్సు. జీరో విద్యుత్తు. బోనస్. ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచిందన్నారు. ఒక్కొక్కటిగా హామీలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కేటీఆర్ లాంటి బచ్చాగాళ్ళు ఎంతమంది వచ్చినా రేవంత్ రెడ్డి ఎవరు ఏమి చేయలేరని ఇంకా నాలుగు సంవత్సరాలు సంపూర్ణ పాలనను అందిస్తారన్నారు. మరోసారి మంత్రులపై గాని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై గాని అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. సమావేశానికి ముందు నూతనంగా ఎన్నికైన ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోల వెంకటేష్. పట్టణ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్. పట్టణ ఉపాధ్యక్షుడు బట్టు శంకర్. ప్రధాన కార్యదర్శి షేక్ పాషా. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫయాజ్. ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ దూదిగాం ప్రమోద్. సీనియర్ నాయకుడు అజ్జు. హబీబ్. కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలకిషన్. యూత్ కాంగ్రెస్ నాయకుడు రాజ్ కుమార్. రమణ. అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగువానిలంకలో "యెరుబండి" వారి మూడవ ఆత్మీయ కలయిక






**ఆలమూరు నవంబర్ 17 (అఖండ భూమి):** కార్తీక మాసం సందర్భంగా యెరుబండి వారి మూడవ ఆత్మీయ కలయిక అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామంలో ఆదివారం జరిగింది.తెలుగు రాష్ట్రాల నుంచే గాక దేశ వ్యాప్తంగా ఉన్న యెరుబండి వారి కుటుంబీకులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు.టూరిస్ట్ బస్సులు, వ్యాన్లు, కార్లు, మోటార్ సైకిల్స్ ద్వారా కుటుంబ సమేతంగా ఈ ఆత్మీయ కలయిక కు విచ్చేసి ఒకరి కొకరు ప్రేమానురాగాలను పంచుకున్నారు. మొదటి ఆత్మీయ కలయిక రాజోలు నియోజకవర్గం ఈదరాడ లో జరగగా రెండవది రాజమహేంద్రవరం సమీపంలోని వెంకటనగర్ లో జరిగింది. మూడవది బడుగువానిలంకలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ యెరుబండి ధర్మరాజు ఆధ్వర్యంలో పచ్చని పంట పొలాల మధ్య గౌతమి గోదావరి చెంతన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎంతో సందడిగా జరిగింది. ఎక్కడెక్కడి నుంచో వచ్చిన ఈ కుటుంబీకులంతా కలుసుకుని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చక్కటి ఆత్మీయ విందు తో ఆటపాటల మధ్య ఉదయం నుంచి సాయంత్రం వరకు వీరంతా ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ఇటువంటి ఆత్మీయ కలయిక ఎంతో మంచి పరిణామం అన్నారు.ఈ బిజీ జీవితాన్ని పక్కనపెట్టి ఏడాదికి ఒక్కసారి ఇలా కుటుంబ సభ్యులతో కార్తీకమాసం శుభవేళ జరుపుకోవడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఐక్యమత్యం చాటాల్సిన అవసరం ఎంతో ఉంటుందని ఇలా యెరుబండి వారి కుటుంబీకులు కలుసుకుంటూ తమ బంధాన్ని బంధుత్వాన్ని బలపరచుకోవడం ప్రశంసనీయమన్నారు.ఇటువంటి ఆత్మీయ కలయిక ఎందరికో ఆదర్శవంతంగా నిలుస్తుందని సత్యానందరావు పేర్కొన్నారు. మరో ముఖ్య అతిథి కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ యెరుబండి వారు ఏర్పాటు చేసుకున్న ఈ ఆత్మీయ కలయిక ఎంతో కనుల పండువుగా ఉందన్నారు.ఇలాంటి ఆత్మీయ కలయికలు భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ ఆత్మీయ కలయికకు యెరుబండి వారి కుటుంబీకులతో పాటు లంక గ్రామాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు విచ్చేశారు.

# అల్లూరి గాం గంటందొర, మల్లు దొర సేవా సంఘం పేదలకు చేరువ కావాలి

ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వెంకట రమేష్ నాయుడు




**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఆంగ్లేయుల నుండి భారతమాత విముక్తి కోసం గిరిజనుల తరుపున మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు తో కలసి పోరాటం చేసిన గాం గంటందొర, మల్లు దొర లో పేరుతో ఏర్పాటు చేసిన సేవా సంఘం పేదలకు చేరువు కావాలని ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ నాయుడు ఆకాంక్షించారు ఆదివారం గాజువాకలోని అల్లూరి గాం గంటందొర, మల్లు దొర సేవా సంఘం నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం రీజనల్ బోర్డు చైర్మన్ సియ్యారి దొన్ను దొరక కలసి ఆయన హాజరయ్యారు ప్రారంభోత్సవం అనంతరం జరిగిన కార్యక్రమంలో రమేష్ నాయుడు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల త్యాగాలను ప్రజలకు సేవ చేసే దృక్పథానికి సేవలను జోడించడం శుభసూచకమన్నారు. నేటి తరం వారికి అల్లూరి సీతారామరాజు గాం గంటందొర, గాం మల్లు దొర పోరాట స్ఫూర్తిని తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు చరిత్ర భవిష్యత్తుకు పునాది అనే విషయం నేటి తరానికి తెలియజేసినప్పుడే వారు ఆనాడు చేసిన త్యాగానికి విలువ ఉంటుందని రేపటి భవిష్యత్తుకు మంచి పునాదులు ఏర్పడతాయని తెలిపారు స్వతంత్ర సమరయోధుల పేరిట ఈ సేవా సంఘం ఏర్పాటు చేసిన స్వర్గీయ పడాల వీరభద్రరావు శివంగి నాగేశ్వరరావుకు పోతిన వెంకటేశ్వర్ రావుకు అభినందనలు తెలిపారు రామ్మూర్తి నాయుడికి నివాళులు అర్పించిన కిల్లు వెంకట రమేష్ నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లు వెంకటరమేష్ నాయుడు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి ఎన్ పాత్రుడు న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ సిఐ జి గాలి బాబు తదితరులు పాల్గొన్నారు.

# గురి మిస్సవొద్దు గురూ!



అది ఓ పూర్వ విద్యార్థుల సమావేశం. కాలేజి వదిలిన ఇరవై ఏళ్లకు వాళ్లందరూ ఒకచోటుకు చేరుకోగలిగారు. వాట్సాప్ గ్రూపుల్లోనో, ఒకే ఊళ్లో ఉండటం వల్లనో కొందరు తరచూ కలుసుకుంటున్నా%ూ% అందరూ కలిసి కబుర్లు కలబోసుకున్న సందర్భం అదే! నువ్వేం చేస్తున్నావంటే.. నువ్వేం చేస్తున్నావనే పలకరింపులతో సమావేశం మొదలైంది. ఆశ్చర్యం! అప్పట్లో చాలా ప్రతిభావంతులైన కొంతమంది కెరీర్లో వెనకబడి, ఉద్యోగాలకు ఇబ్బందిపడటం కనిపించింది. అరకొరగా స్థిరపడతారనుకున్న మరికొందరు అద్భుతంగా రాణిస్తున్నారు. దీనికి విధి, పరిస్థితులు, దురదృష్టం లాంటి కారణాలు చెప్పుకోవచ్చు. కానీ, కొన్ని విషయాల్లో మన అలసత్వం, చిన్నవే కదా అనుకునే బలహీనతలే జీవితాన్ని శాసిస్తాయి. వాటిని కూడా మనం సరిచేసుకోవచ్చు. కానీ, మన పనితీరును, జీవితాన్ని మెరుగుపరుస్తాయనే భ్రమలో కొన్ని తప్పులు చేస్తుంటాం. అవి తప్పు కాదన్న విషయమే గ్రహించం కాబట్టి%ూ% సరిదిద్దుకునే ప్రయత్నమే జరగదు. అలాంటి కొన్ని అంశాల గురించి మాట్లాడుకునే ప్రయత్నమిది. చెట్టు మీద పక్షి కన్నును మాత్రమే చూసి బాణం గురిపెట్టిన అర్జునుడికి ఆ రోజున ఏ పరధ్యానాలూ లేకపోవచ్చు. కానీ, కాలం మారింది. అరచేతిలో వైకుంఠంలా తోచే మొబైల్ ఫోన్ దగ్గర నుంచీ నట్టింట తాండవమాడే ఓటీటీ వరకూ అన్నీ మన దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేసేవే. మరోవైపు లక్ష్యాల తీరు కూడా మారిపోయింది. ఒక ప్రభుత్వ ఉద్యోగమో, ఓ సొంత ఇల్లో మాత్రమే ఇప్పటి గురికి సరిపోవడం లేదు. ఖండాలు దాటి వెళ్లాలి, గజాల కొలతల్ని మించిన భవనాలు కొనాలి, అంతులేని ఎత్తులకు ఎదగాలి. అందుకోసం మరింతగా ప్రయత్నించాలి. కాలాన్నీ, డబ్బునూ, ప్రతిభనూ మరింత జాగ్రత్తగా వినియోగించుకోవాలి. ఆ నేపథ్యంలో మరికొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కెరీరే కాదు జీవితమే పరిపూర్ణంగా మారుతుంది.

## మల్టి టాస్కింగ్- ఒకేసారి ఎక్కువ తప్పులు

ఉన్న సమయం తక్కువ. సాధించాల్సింది కొండంత. అందుకే అందరూ మల్టి టాస్కింగ్ మీద దృష్టి పెడుతున్నారు. కోడింగ్ చేస్తూనే ఆఫీస్ కాల్, ప్రాజెక్ట్ గురించి సమాచారం వెతుకుతూనే మెయిల్, వంట చేసుకుంటూనే జూమ్ మీటింగ్. ప్రతీ రంగంలోనూ ఈ మల్టి టాస్కింగ్ కనిపిస్తున్నది. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ పరిశోధన మల్టి టాస్కింగ్ మరింత ఒత్తిడికి దారి తీస్తుందని తేల్చింది. మల్టి టాస్కింగ్ చేస్తున్నప్పుడు అభ్యర్థుల హృదయ స్పందన పెరిగిపోవడాన్ని పరిశోధకులు గమనించారు. అంతేకాదు! ఏకాగ్రతతో చేయాల్సిన పనిని మరో పనితో జోడించినప్పుడు ఏ సమాచారం విలువైంది, ఏ విషయంలో చర్యలు తీసుకోవాలి లాంటి కీలకమైన అంశాలలో పొరపాట్లు చేస్తామట. మన స్వల్పకాలిక జ్ఞాపక శక్తి (%హాప్త్రశీతీ్ వతీఎ ఎవఎశీతీం%) మీద తీవ్రమైన ప్రభావం చూపడమే ఇందుకు కారణం. ఉదాహరణకు ఆఫీస్ కాల్ వింటూ పనిచేసుకుంటున్నామని మనం అనుకుంటాం. కానీ, ఆ కాల్‌లో అతిముఖ్యమైన విషయం మన చేజారిపోయి, అల్పమైన సందర్భమేమో గుర్తుండిపోతుంది. ఇదే విశ్వవిద్యాలయంలో జరిగిన మరో పరిశోధన, మల్టి టాస్కింగ్ వల్ల పొరపాట్లు కూడా ఎక్కువ అవుతాయని తేల్చింది. ఇలాంటి ఎన్నో కారణాలు వల్ల%ూ% మల్టి టాస్కింగ్ చేసేటప్పుడు మన ఉత్పాదకత కనీసం 20 శాతం తగ్గిపోతుందని ఓ అంచనా. దురదృష్టం ఏమిటంటే%ూ% ఈ ప్రక్రియను సమర్థతకు ప్రతీకగా భావించడం. ఆ దృక్పథం సైతం ప్రతికూలమైన ఫలితాలను ఇస్తుందని చెబుతున్నారు.

## నూటికి నూరు శాతం!

ఏం చేసినా పరిపూర్ణంగా (%జూవతీటవష్%) చేయాలని చాలామందికి ఉంటుంది. వినడానికి బాగానే ఉంటుంది. అది ఓ గొప్ప లక్షణంగానూ అనిపిస్తుంది. ఇందులో నిజానిజాలు తెలుసుకోవాలని అనుకున్నారు హార్వర్డ్ బిజినెస్ స్కూల్ పరిశోధకులు. దీనికోసం ఉద్యోగాలకు సంబంధించిన ఓ 95 పరిశోధనల సారాన్ని గమనించారు. వీటన్నిటిలో వ్యక్తమైన అభిప్రాయం ఒక్కటే! ప్రతిదీ పరిపూర్ణంగా చేయాలనుకునే తత్వం, ఉద్యోగానికీ విజయాలకూ అడ్డంకిగా నిలుస్తున్నది. పైకి చూసేందుకు పరిపూర్ణవాదులు అవసరానికి మించి శ్రద్ధ కనబరుస్తున్నట్టుగా, ఎక్కువగా గంటలు పనిచేస్తున్నట్టుగా కనిపిస్తుంది. కానీ, దీర్ఘకాలంలో అది ఒత్తిడి, కుంగుబాటు లాంటి పరిస్థితులకు దారితీస్తున్నది. పని ఒక వ్యసనంగా మారిపోవడం, దానివల్ల ఒంటరితనం, అనుకున్నది నూరు శాతం సాధించలేనప్పుడు నిరాశ%ూ% లాంటి సవాలక్ష సమస్యలు కనిపించాయి. అన్ని విషయాల్లోనూ పరిపూర్ణంగా ఉండాలనుకునే తత్వం ఓ వ్యక్తి చుట్టూ కనిపించని గోడను కట్టేస్తుంది. తినే ఆహారం దగ్గర నుంచీ తన చుట్టూ ఉన్న బంధాల వరకూ ప్రతిదీ పర్‌ఫెక్ట్‌గా ఉండాలనుకునే ప్రయత్నం నిరంతరం యుద్ధానికి దారితీస్తుంది. మరి దీన్ని నియంత్రించడం ఎలా? తేలికే! ఎక్కడ ఆగాలో స్పష్టత ఏర్పరుచుకోవడం, తప్పులు సహజమని మనకు మనం ఒప్పుకోవడం, సమస్యను ఎవరో ఒకరితో పంచుకోవడం%ూ% ఇవేవీ కుదరకపోతే థెరపిస్టును కలవడం తప్పకుండా ఫలితాన్ని ఇస్తాయి.

## తెర చాటున

ఏదో ఊసుపోక పని మధ్యలో మొబైల్ చూస్తాం. ఓసారి అలా స్క్రీన్ కదుపుతామా%ూ% ప్రతి 30 సెకన్లకీ ఓ కొత్త వీడియో కనిపిస్తుంది. ఏదో ఓ వైరల్ వార్త పలకరిస్తుంది. చూస్తుండగానే 30 సెకన్లు కాస్తా 30 నిమిషాలుగా మారిపోతాయి. ఉపశమనం రాదు సరికదా%ూ% అలసట కూడా తీరదు. 77 శాతం మంది ఉద్యోగులు పని సమయంలో సోషల్ మీడియాలో మునిగిపోతున్నారని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. హార్వర్డ్ బిజినెస్ రివ్యూ ఓ ఆరున్నర వేల మంది ఉద్యోగుల మీద సోషల్ మీడియా ప్రభావాన్ని అంచనా వేసింది. 'ఊరికే ఓ వీడియో చూడండి. ఆ తర్వాత పని చేస్తారా లేకపోతే అలాంటి వీడియోనే చూస్తారా!' అనే సందర్భాన్ని సృష్టించినప్పుడు వరుస వీడియోలకే ఓటు పడటాన్ని గమనించింది. మన దేశానికే చెందిన %చీ×వీనూాచీూ% సంస్థ చేసిన మరో పరిశోధనలో%ూ% ఒకసారి సోషల్ మీడియాలో తలదూర్చి తీస్తే, మళ్లీ పని మీద పూర్తి ఏకాగ్రత కలగడానికి ఏకంగా 23 నిమిషాలు పడుతుందని తేలింది. సోషల్ మీడియా వల్ల పనితీరే కాదు%ూ% మానసిక, శారీరక సమస్యలు కూడా వస్తాయన్న విషయం తెలిసిందే. ఆ నష్టాల జాబితా మొదలుపెడితే ఇక అంతే ఉండదు. అందుకే సోషల్ మీడియా వ్యసనం మనకు కూడా ఉందేమో అని సరిచూసుకోవాలి. చూడకుండా ఉండలేకపోవడం, నియంత్రణ లేకపోవడం, తగ్గించే ప్రయత్నం చేస్తే చిరాకు, ఎక్కువ సమయం గడపడం లేదంటూ అబద్ధాలు చెప్పాల్సి రావడం లాంటివన్నీ ఆ వ్యసనానికి లక్షణాలే. నోటిఫికేషన్స్ తీసేయడం, కొన్ని యాప్స్ డిలిట్ చేయడం, ఆఫీసులో సాధారణ ఫోన్ వాడటం%ూ% లాంటి ఎన్నో చర్యల ద్వారా ఈ వ్యసనం మీద నియంత్రణ సాధించవచ్చు.

## ముక్కలుగా వ్యక్తిత్వం!

మనస్తత్వశాస్త్రంలో ఫ్రాగ్మెంటేషన్ అనే మాట ఉంది. నిర్ణయాలు తీసుకోలేకపోవడం, ఉద్వేగాలలో చిక్కుకోవడం. అయితే ఉద్రేకంగా లేదా నిస్సత్తువగా ఉండటం, మనసుకు నచ్చింది చేయాలని ఉన్నా తీవ్రమైన విముఖత, శరీరం మీద కూడా అభిమానం లేకపోవడం, ఎవరితోనూ సన్నిహితంగా ఉండలేకపోవడం, జీవితం పట్ల విరక్తి%ూ% ఇలాంటి లక్షణాలు ఉండే స్వభావమిది. చిన్నతనంలో నిర్లక్ష్యం, హింస, కష్టాలు ఎదుర్కొన్నవారిలో ఈ తీరు ఎక్కువగా కనిపిస్తుంది. నిజానికి ఇది ఓ సమస్య అని కూడా ఎవరూ గుర్తించకపోవడమే అసలైన సవాలు. దాన్ని గుర్తించి అధిగమించే ప్రయత్నం చేసినప్పుడు తప్పకుండా సత్ఫలితాలు ఇస్తుంది. తన సమస్యను దగ్గరి వారితో పంచుకోవడం, అనుబంధాలను పెంచుకునే ప్రయత్నం చేయడం, ఏకాగ్రత పెరిగే అలవాట్లు చేసుకోవడం, ప్రకృతి మధ్య గడపడం, తనలో ఉన్న వైరుధ్యాలను అవసరమైతే నోట్ చేసుకుని విశ్లేషించుకోవడం%ూ% లాంటి సవాలక్ష సూచనల ద్వారా దీన్ని సరిదిద్దుకోవచ్చు. ఇవేవీ పనిచేయకుంటే థెరపిస్టుల దగ్గరకు వెళ్లినా చాలా ఉపయోగం ఉంటుంది.

## వాయిదా!

చాలామంది అద్భుతంగా పనిచేస్తారు. ప్రతిభతో మెప్పిస్తారు. కానీ, గడువు పెడితే మాత్రం గడగడలాడిపోతారు. ఈ పని చేసి తీరాలి, ఇది నిబంధన ప్రకారం సాగాలి అన్న మాటలు వినిపించగానే వాటిని వాయిదా వేయడం మొదలుపెడతారు. చూసేవాళ్లకు అది బద్ధకంగా కనిపిస్తుంది. నిజానికి వాయిదా వేయడం అనేది జ్వరంలాగా ఓ లక్షణం మాత్రమే. వ్యక్తిత్వంలో ఉన్న భయాలకు అది చిహ్నం. వాటిని గుర్తించనంత వరకూ వైఫల్యాలను కప్పిపుచ్చుకోక తప్పదు. ఫలితం అప్పటికప్పుడు కనిపించాలనే అసహనం (%ూతీవంవత్ దీఖుం%), పెంపకంతోపాటు పెరిగిన ఆత్మన్యూనత, తేలికైన ఎంపికనే కోరుకునే తీరు (%జూశ్రీఖుంబతీవ జూతీఅఅఎఆజూశ్రీవ%), కుంగుబాటు, విజయం సాధిస్తానో లేదో అనే ఒత్తిడి (%జూవతీటశతీఖుఅఎవ ఖఅఇఅవ్ఎౌ% లాంటి ఎన్నో కారణాలు ఇందుకు దారితీస్తాయి. వాయిదా వేయడానికి ఎప్పుడైతే కారణాలు వెతుక్కుంటున్నామో, వాయిదా వేస్తున్నామనే మాటను పడుతున్నామో%ూ% అప్పుడే మనలో సమస్య ఉందని గుర్తించి తీరాలి. అనుకున్న పనిని వెంటనే చేసెయ్యడం, సమయ పాలన (టైం మేనేజ్‌మెంట్)కు సంబంధించిన %ూూజుజ% లాంటి చిట్కాలను పాటించడం, భయం మూలాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లాంటి చర్యలతో దీన్ని సరిదిద్దుకోవచ్చు.

## జీవితం మరీ అంత చిన్నది కాదు!

ఆయన ఒక్కసారి కూడా సెలవు పెట్టలేదు, తన పనేదో తనది, క్రమశిక్షణకు మారుపేరు. ఇలాంటి మాటలు పొగడ్తలుగా బాగుంటాయి. కానీ, సంస్థకు నష్టం వచ్చినప్పుడు? అందుకే జీవితం అంటే ఆఫీసు కుర్చీనో, ఉద్యోగమో మాత్రమే కాదు. ఓసారి తలెత్తి చుట్టూ ఏం జరుగుతున్నదో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఆఫీసులో ఎలాంటి మార్పులు వస్తున్నాయి, మార్కెట్లో ఎలాంటి నైపుణ్యాలకు విలువ పెరుగుతున్నది అన్న విషయం మీద ఎరుక ఉండాలి. ఇంట్లో పిల్లలు ఏం చేస్తున్నారు, వాళ్ల భవిష్యత్ అవసరాలు ఎలా ఉండబోతున్నాయి అనే ఆలోచనా ఉండాలి. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అంటే ఇంట్లో మొబైల్ చూసుకుంటూనో, నిద్రపోతూనో కాదు%ూ% కలిసి కాలం గడపడం అని గుర్తించాలి. ఒక్కమాటలో చెప్పాలంటే మంచి పెయింటింగ్%ూ% ఏదో ఒక చుక్కతోనో గీతతోనో పూర్తయ్యేది కాదు. జీవితం ఓ అందమైన దృశ్యంలా ఉండాలంటే ఇల్లు, ఆఫీసు, చెట్లు, కొండలూ%ూ% అన్నీ ఉండాల్సిందే!

## ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నాం!

అసలే కదలని మెదలని సెడెంటరీ లైఫ్ ట్సైల్. దానికి తోడు పోషకాలు లేని ఆహారం. ఆపై ఉద్యోగంలో ఒత్తిడి. ఆరంకెల జీతాన్ని, కారు మోడళ్లనీ గమనించుకుంటే సరిపోదు. నడివయసుకు చేరుకోక ముందే అకస్మాత్తుగా మాయం అవుతున్న నేస్తాలు చేస్తున్న హెచ్చరిక ఇదే! అందుకే కెరీర్‌లో ఎదుగుతూనే ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చేసిన %ూఅటవం ూఅఎజూశ్రీవ% 7 అనే సూచనను చాలామంది పాటిస్తున్నారు. వేలమంది ఆరోగ్యశైలిని వారిలోని కోట్లాది జన్యువులనూ పరిశీలించిన తర్వాత రూపొందించిన నివేదిక ఇది. ధూమపానం చేయకపోవడంబీ బరువును నియంత్రణలో ఉంచుకోవడంబీ కనీస వ్యాయామంబీ పౌష్టికాహారంబీ కొలెస్ట్రాల్, రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం%ూ% ఈ ఏడు సూత్రాల మీద పట్టు సాధిస్తే%ూ% నిండైన జీవితం మన సొంతం అవుతుందనీ, పరిపూర్ణ ఆయుష్షు సాధ్యమవుతుందని గణాంకాలతో సహా నిరూపిస్తున్నదీ నివేదిక. ఇవే కాదు రిస్క్ తీసుకునేందుకు భయపడటం, దక్కినవాటి పట్ల కృతజ్ఞతగా లేకపోవడం, ఎవరి జీవితం వారిదే అనుకుంటూ ఇతరులకు సాయం చేసేందుకు వెనకాడటం%ూ% లాంటి ఎన్నో విషయాలు చాలామందిని తమ ప్రతిభకు తగిన స్థాయిలో ఎదగనీయకుండా చేస్తున్నాయి. ఇలాంటి చిన్నచిన్న అడ్డంకులను దాటుకుంటే ప్రతీ జీవితమూ అద్భుతంగా మారిపోతుందనడంలో అనుమానం లేదు. కావాలంటే ఓసారి పాటించి చూడండి.

## లక్ష్యం ముఖ్యం

జాగ్రత్త ముఖ్యమే. లక్ష్యాన్ని నిర్ణయించుకునేటప్పుడూ, ప్రణాళికలు రూపొందించుకునేటప్పుడూ%ూ% దారిలో ఉండే సమస్యలను దృష్టిలో ఉంచుకోవడమూ అవసరమే. అలాగని నిరంతరం అడ్డంకుల మీదే మనసును సారిస్తే%ూ% తెలియకుండానే దాని వైపు ప్రవర్తిస్తాం. రోడ్డు మీద ప్రయాణించేవారికి ఇది అనుభవమే. దారి పక్కనే ఉన్న దిమ్మెను తప్పించాలి అని మనసులో నిశ్చయించుకుని%ూ% నేరుగా వెళ్లి దాన్నే గుద్దుకుంటారు. అందుకే పైలట్లకు శిక్షణలో ఓ ముఖ్యమైన సూచన చేస్తూ ఉంటారు. %ఖీశీఎబం శీఅ్ ష్త్రవ జూఖ్త్రా చీశీ శీఅ్ ష్త్రవ శీఎఖుఎశ్రీవం% అని. రన్‌వే మీదకు దిగేటప్పుడు, వేల అడుగుల ఎత్తున ఎగిరేటప్పుడు దారి మీద కాకుండా పక్కన ఉన్న ప్రమాదాల మీద దృష్టి పెడితే ఏకాగ్రతే కాదు, పట్టు కూడా తప్పుతుంది. అర్జునుడు పక్షి కన్నుకే గురిపెట్టిన కథ ఇందుకే చెప్పుకునేది!

## రాజకీయానికి బలయ్యేది మనమే!

ఓ కొత్త ఉద్యోగంలో చేరాం. మిగతావాళ్లకంటే భిన్నమని ఎలా నిరూపించుకోవాలి? జీతంలో, పదోన్నతిలో పై మెట్టుకు ఎలా చేరాలి? ఇంతవరకూ ప్రశ్నలు సబబుగానే ఉంటాయి. కానీ, అంతకు మించితేనే సమస్య. సృజన చూపిస్తే, శ్రమిస్తే%ూ% మన సత్తా ఎలాగూ తెలుస్తుంది. ఒకరి మెప్పు కోసమో, మరొకరిని తక్కువ చూపించడానికో ప్రయత్నిస్తే మాత్రం దీర్ఘకాలంలో పతనం తప్పదు. సాటి ఉద్యోగి తప్పు చేయాలని ఎదురుచూస్తూ%ూ% చేస్తే దాన్ని ప్రచారం చేస్తూ సంతోషించడం, గ్రూపులుగా విడిపోవడం, నైపుణ్యాన్ని ఇతరులతో పంచుకోకపోవడం, ఇతరుల గురించి చెడుగా మాటలు, పై అధికారిని పొగడ్తలతో ప్రసన్నం చేసుకోవడం%ూ% లాంటివన్నీ ఆఫీసు రాజకీయాల కిందకే వస్తాయి. ఆఫీసులో ఇలాంటి వాతావరణం ఉంటే స్పష్టంగా తెలిసిపోతుంది. మనం కూడా అందులో భాగస్వాములు కావాలా వద్దా అనే జంజాటమూ మొదలవుతుంది. చాలామంది ఏదన్నా సంస్థలో కొన్నేళ్లకు మించి పనిచేయకపోవడానికి కారణం ఆఫీసు రాజకీయాలే! వాటిలో మునిగిపోయి, అవమాన భారంతో సంస్థ నుంచి బయటికి వచ్చి%ూ% రాజకీయాలకు బలైపోయానని చెప్పుకోవడం బాధాకరమే. కానీ, వీటిని తప్పించుకోవడం తేలికే అన్నది కార్పొరేట్ పండితుల మాట. ఇందుకోసం చాలా సూచనలే వినిపిస్తాయి కానీ అందులో ముఖ్యమైన కొన్ని అంశాలు మాత్రం తప్పకుండా గుర్తుంచుకోవాలి. విలువల పట్ల కచ్చితంగా ఉండేవారిని ఆఫీసు రాజకీయాల్లోకి దింపేందుకు ఎవరూ బలవంతపెట్టరు. మీ గురించో ఇతరుల గురించో వినిపించే ప్రతికూలమైన మాటలకు స్పందించే ముందు కాస్త ప్రశాంతంగా ఆలోచించండి. ఆఫీసు నిబంధనలను, లక్ష్యాలను క్రమం తప్పకుండా పాటించినంత కాలం ఏ రాజకీయాలూ మన జోలికి రావు. ఆఫీసుకు సంబంధించి మీ నోటి నుంచి వచ్చే ప్రతి మాటా%ూ% మరొక చోటికి చేరుతుందని గుర్తుపెట్టుకోండి. ఇతరులకు సాయం చేసేందుకు, అనుమానాలు తీర్చేందుకు సిద్ధంగా ఉండండి. అది మీ గౌరవాన్ని పెంచుతుంది. ఫలితాలు ఎప్పటికైనా బయటపడతాయి. మాటల కంటే ఎక్కువ శబ్దం చేస్తాయి. అందుకని మీ పనినే మాట్లాడనివ్వండి.

పనికి సంబంధించి ఏం చేశాం, అది ఏ దశలో ఉంది, ఎలాంటి ఫలితాలు వచ్చాయి లాంటి విషయాలన్నీ నోట్ చేసి ఉంచుకోండి. చిన్నచిన్న తప్పులే! ఆది నిష్ఠూరమే మేలు: సరే అని ఒప్పుకోవడం తేలిక%ూ% ఆ తర్వాత తప్పుకోవడం అసాధ్యంగా మారిపోవచ్చు. పై అధికారి పెట్టే బాధ్యత కావచ్చు, కొలీగ్ అడిగే సాయం కావచ్చు, వచ్చిన పనిలో నాణ్యత కావచ్చు%ూ% తలాడించే ముందు ఒక్క క్షణం ఓపిక పడితే, ఆ పని చేయడంలో సాధకబాధకాలను ముందే నివృత్తి చేసుకుంటే పని సజావుగా సాగిపోతుంది. లేకపోతే తిట్టుకుంటూ పని చేయడం అటుంచితే%ూ% వాయిదాలు వేయడం, మాటామాటా పెరగడం లాంటి సమస్యలు ఎదురవుతాయి.

**వైఫల్యాల బరువు మనదే:** తీవ్రతను బట్టి ప్రతి వైఫల్యమూ ఎంతో కొంత ప్రభావం చూపిస్తుంది. ఆ విస్ఫోటనంలో అసహనం బయటపడటం సహజం. దాంతో ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడమో, తప్పు నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడమో జరుగుతుంటుంది. గెలుపోటములలో ఒక భాగంగా వైఫల్యాన్ని అంగీకరించినప్పుడు, పరిస్థితులను అంచనా వేసేందుకు గొప్ప అవకాశంగా భావించినప్పుడు%ూ% అసహనం ఉండదు.

**మనసా రిలాక్స్:** నిరూపించుకోవాలంటే కష్టపడి తీరాల్సిందే. శక్తియుక్తులను పూర్తిగా వినియోగించాల్సిందే! కానీ, అటు శరీరమూ, ఇటు మనసూ ఒత్తిడిలోకి జారకుండా, నీరసించి పోకుండా గమనించుకుంటూ ఉండాలి. పనికీ పనికీ మధ్యలో విశ్రాంతి తీసుకోవడం, పనిగంటల విషయంలో పరిమితి గమనించుకోవడం, కుటుంబంతో కాసేపు సమయం గడపడం, వ్యాయామానికీ తగినంత ప్రాధాన్యం ఇవ్వడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

**సలహాలు వినండి:** పని అన్నాక రకరకాల సలహాలు వినిపిస్తాయి. వినడంలో తప్పు లేదు. వాటి గురించి కాసేపు విశ్లేషించడం వల్ల సమయం వృథా కాదు. మెదడుకి మూతపెట్టేసి, సలహా వినిపిస్తే చిరాకుపడిపోతే%ూ% కొన్నిసార్లు విలువైన సూచనలు చెవి పక్క నుంచి జారిపోవచ్చు. సలహాలు వినేందుకు సానుకూలంగా లేకపోతే అనుభవజ్ఞులు దూరమైపోవచ్చు.

**సాయం కోసం సిగ్గు వద్దు:** అందరికీ ప్రతి విషయంలోనూ అన్నీ తెలియాలని లేదు. సకలశాస్త్ర పారంగతుడు ఈతలో ప్రావీణ్యుడు కాకపోవచ్చు. కానీ, చాలామంది ఇతరులను అడిగేందుకు సిగ్గుపడతారు. చులకన అవుతామని వాపోతారు. సాంకేతికంగానే కాదు%ూ% ఏదన్నా కష్టం వచ్చినప్పుడు కూడా దాన్ని ఇతరులతో పంచుకునేందుకు మొహమాటపడతారు. సలహా అయినా, ఓదార్పు అయినా నోరు తెరిచి అడిగినప్పుడు అంతరాలు కరిగిపోతాయి. పరిష్కారానికి ఎంపికలు పెరుగుతాయి.

## నేడు పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా విజ్ఞప్తుల స్వీకరణలి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, ఐ.ఎ.ఎస్



నంద్యాల, నవంబర్ 17 (అఖండ భూమి న్యూస్): ఈ నెల 18వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 18వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విధుల్లో తీవ్ర అలసత్వం వహించిన 5 గురు వైద్య సిబ్బందిపై సస్పెన్షన్ వేటులి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల, నవంబర్ 17 (అఖండ భూమి) :** డోన్ మండలం కొత్త బురుజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించిన ఐదు మంది వైద్య సిబ్బందిపై సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీన డోన్ మండలం కొత్త బురుజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించిన సి.నీలిమ, ఎఫ్ఎన్ఓ, మరియు డి. నాగరాజు, తోటిలను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఎలాంటి సెలవు, ముందస్తు అనుమతి, చెప్పా పెట్టకుండా విధులు బహిష్కరించిన ఎం.అన్నపూర్ణ, స్టాఫ్ నర్సు, బి.రేఖ, ఫార్మసిస్ట్, గ్రేడ్ -%××%, ఎం.శంకరమ్మ, సీనియర్ అసిస్టెంట్ మొత్తం ఐదు మంది వైద్య ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అక్రమ ప్లాటును కబ్జా చేస్తున్న గ్రామస్తులు



**ఆలేరు మండలం. నవంబర్ 17. (అఖండ భూమి):** ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో ని చొప్పరి నరసయ్య తండ్రి నారయ్య గ్రామం జిల్లాల పురం మండలం ఆలేరు జిల్లా నల్లగొండ చెక్కిళ్ల మల్లమ్మ ధర్మయ్య గ్రామం గుండ్లగూడ గ్రామానికి చెందిన వీరు మండలం ఆలేరు జిల్లా నల్గొండ రాయిచున్నది రసీదు వివరణ ఏమనగా నీ వద్ద నీవు ప్లాటు ధర చేసుకున్న రూపాయలు ఈరోజు వరకు నా రసీదు 90 వేల రూపాయల అక్షరాల నాకు ముట్టినవి ఇట్టి రసీదు నా ఇష్టపూర్వకంగా వ్రాయించి ఇచ్చినది నిజం. సాక్షులు ఎండి రేష్మ షరీఫ్ కే యాదగిరి

## ఎకరాల అటవీ భూమిలో గంజాయి సాగు ధ్వంసం చేసిన పోలీసులు



**పాడేరు నవంబర్17(అఖండ భూమి) :** గంజాయి స్మగ్లర్లు బరి తెగించారు. ఏకంగా అటవీశాఖకు చెందిన భూమిలోనే గంజాయి సాగు చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం మనబంగి పంచాయతీ జడిగూడలో 15 ఎకరాల అటవీ భూమిలో గంజాయి సాగును పోలీసులు గుర్తించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సూచనలతో రెవెన్యూ, అటవీశాఖ, పోలీసుల సమన్వయంతో ధ్వంసం చేసి తగులబెట్టారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గంజాయి రవాణా, సాగుపై ఇటీవల పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వం ఇచ్చే సాయంతో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు..

## హైదరాబాద్ నుంచి నారావారిపల్లెకు రామ్మూర్తి నాయుడు భౌతికకాయం




**దరాబాద్ నవంబర్ 17(అఖండ భూమి) :** హైదరాబాద్ నుంచి నారావారిపల్లెకు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు రామ్మూర్తి నాయుడు భౌతికకాయాన్ని ఇవాళ(ఆదివారం) ఉదయం ప్రత్యేక విమానంలో తీసుకువెళ్లనున్నారు. ఏఐజీ హాస్పిటల్ నుంచి బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు రామ్మూర్తినాయుడి భౌతికకాయం చేరుకుంది. ఈమేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దగ్గరుండి తన చిన్నాన్న భౌతికకాయాన్ని నారావారిపల్లెకు మంత్రి నారా లోకేష్ తరలిస్తున్నారు. ప్రత్యేక విమానంలో నారా రామ్మూర్తి నాయుడు పార్థీవదేహాన్ని రేణిగుంట విమానాశ్రయానికి నారా లోకేష్ తీసుకురానున్నారు. 7: 45గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి ప్రత్యేక విమానం చేరుకోనుంది. 9 గంటలకు నారావారిపల్లిలోని నారా చంద్రబాబు నాయుడు ఇంటికి రామ్మూర్తి నాయుడు పార్థీవ దేహం చేరుకోనుంది. నారా లోకేష్‌తో పాటు నారా , నందమూరి కుటుంబాలు, పార్టీ శ్రేణులు అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. ఉదయం 9:30గంటల నుంచి రామ్మూర్తి నాయుడుని చివరి చూపు చూడడానికి కార్యకర్తలకు అనుమతి ఇచ్చారు. మధ్యాహ్నం 2:30గంటలకు నారావారిపల్లిలోని చంద్రబాబు నివాసం నుంచి నారా రామూర్తి నాయుడు అంతిమయాత్ర ప్రారంభం కానుంది. నారావారిపల్లెలోని నారా రామ్మూర్తి నాయుడు అమ్మానాన్నలు సమాధులు ఉన్న చోటే నారా రామూర్తి నాయుడుకి అంతిమ సంస్కారాలు చేయనున్నారు..

## దాడులకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు, కేటీఆర్ అరెస్ట్ కావాల్సిందే: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో నిందితులు ఎంత పెద్దవారైనా అరెస్టు చేయక తప్పదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తేల్చి చెప్పారు. దాడులకు పాల్పడినవారిపై పీడీ యాక్టు నమోదు చేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. మల్లన్నసాగర్ నిర్మాణం కోసం దళితులు, బీసీలపై కేసులు పెట్టించింది గత ప్రభుత్వమేనని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన కలెక్టర్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కలెక్టర్‌పై జరిగిన దాడి విషయంలో కేసీఆర్ స్పందించాలన్నారు. బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతోందన్నారు. దాడులకు దిగిన వారికి మద్దతిస్తామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.. కేటీఆర్‌తో ఫోన్లో మాట్లాడినట్లు సమాచారం ఉందని అతెలిపారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి, దీని వెనుక కేటీఆర్, మాజీ ఎమ్మెల్యేలు ఇంకా ఎంత పెద్ద వారున్నా వదిలిపెట్టేది లేదని రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. జైలుకు వెళ్లే సానుభూతి కోసం చిల్లర రాజకీయాలకు బీఆర్ఎస్, కేటీఆర్ పాల్పడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. దాడులకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు చేయడానికి వెనుకాడమని అన్నారు. ఫార్ములా-ఈ కారు రేస్ వ్యవహారంలో మనీలాండరింగ్‌పై గవర్నర్ అనుమతిస్తే నిందితులు అరెస్ట్ కావాల్సిందేనని తేల్చి చెప్పారు. జైలుకు వెళ్లకుండా రక్షణ కోసమే కేటీఆర్ ఢిల్లీకి వెళ్లినట్లు తెలుస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టే రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారం రోజుల్లో మొత్తం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తానన్నారు. పత్తి కొనుగోలు విషయంలో కేంద్రమంత్రులు మాట్లాడటం లేదన్నారు. బీజేపీ, కేంద్ర మంత్రుల తీరు చూస్తుంటే.. బీఆర్ఎస్‌కు మద్దతు చేస్తున్నట్లు ఉందన్నారు. మరోవైపు, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరినీ వదిలిపెట్టమని మంత్రి కోమటిరెడ్డి హెచ్చరించారు.చట్ట ప్రకారం అందరూ శిక్ష అనుభవిస్తారని తెలిపారు.

## డ్రోన్ దాడి నుంచి విద్యార్థులను రక్షించిన టీచర్లు..



హైదరాబాద్ : ఇజ్రాయెల్-హెజ్బొల్లా మధ్య భీకర పోరుతో పశ్చిమాసియాలో ఉద్రికత్తలు కొనసాగుతూనే ఉన్నాయి. టెల్ అవీవ్పై ఇటీవల క్షిపణులతో దాడి చేసిన హెజ్బొల్లా మరోసారి డ్రోన్ను ప్రయోగించింది. ఈ క్రమంలోనే అప్రమత్తమైన టీచర్లు పాఠశాలలో ఉన్న విద్యార్థులను రక్షించారు. సైరన్లు సరిగా వినిపించకపోయినా సమయస్ఫూర్తితో వ్యవహరించారు. ఈ మేరకు టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ కథనాలు ప్రచురించింది. హెజ్బొల్లా ప్రయోగించిన డ్రోన్లలో ఒకటి ఇజ్రాయెల్లోని నెషార్లో ఓ కిండర్గార్టెన్ స్కూల్ సమీపంలో పడింది. దాడి జరగడానికి ముందు ఆ ప్రాంతంలో ఎలాంటి సైరన్లు వినిపించలేదు. కానీ, పొరుగునే ఉన్న పట్టణంలో సైరన్లు మోగడంతో ఉపాధ్యాయులు అప్రమత్తమయ్యారు. డ్రోన్ దరి చేరడానికి ముందే చిన్నారులను అక్కడి నుంచి బాంబు షెల్టర్లోకి తరలించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి విద్యార్థుల ప్రాణాలు కాపాడారు. అయితే.. ఆ ప్రాంతంలో సైరన్లు ఎందుకు మోగలేదన్న విషయంపై విచారణ చేపడుతున్నమని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ తెలిపింది. "నిజంగా అద్భుతం జరిగింది. మేమంతా పాఠశాలలో ఉన్నప్పుడు సైరన్లు మోగలేదు. కానీ, పొరుగునే ఉన్న పట్టణం నుంచి సైరన్లు వినిపించాయి. కానీ, అది అంత స్పష్టంగా లేదు. అయినప్పటికీ మేమంతా అప్రమత్తమయ్యాం. వెంటనే చిన్నారులను అక్కడి నుంచి క్షణాల్లో తరలించాం. స్వల్ప వ్యవధిలోనే భారీ శబ్దం వినిపించింది. అదృష్టవశాత్తు మేమంతా ప్రాణాలతో బయటపడ్డాం. మాకు ఎలాంటి గాయాలు కాలేదు" అని టీచర్ సారా యసూర్ వివరించారు.

## త్వరలో 3.39 కోట్ల ఉద్యోగాలు.. ఏ రంగంలో ఉంటాయంటే.




దేశంలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్. గత కొన్ని నెలలుగా లేఆఫ్స్ సంక్షోభంతో ఇబ్బంది పడుతున్న ఉద్యోగులకు ఉపశమనం లభించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో 2023 నుంచి 2028 మధ్య భారతదేశంలో శ్రామిక శక్తి 423.73 మిలియన్ల నుంచి 457.62 మిలియన్లకు పెరుగుతుందని ఓ నివేదిక తెలిపింది. ఈ క్రమంలో వచ్చే ఐదేళ్లలో కార్మికుల సంఖ్య 33.89 మిలియన్లకు అంటే దాదాపు 3.39 కోట్లకు పెరుగనుంది. ఈ నేపథ్యంలో వచ్చే రోజుల్లో అనేక మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ప్లాట్‌ఫాం ఫర్ బిజినెస్ ట్రాన్స్‌ఫర్మేషన్ సర్వీస్‌నౌ నిర్వహించిన కొత్త రిసేర్చ్ ప్రకారం కొత్త టెక్నాలజీ భారతదేశంలోని కీలక వృద్ధి రంగాలలో నైపుణ్యాలకు కొత్త గుర్తింపును ఇస్తుంది. ఇది 2028 నాటికి 2.73 మిలియన్ల కొత్త టెక్నాలజీ సంబంధిత ఉద్యోగాలను సృష్టిస్తుంది. ప్రముఖ కంపెనీ పియర్సన్ నిర్వహించిన పరిశోధన ప్రకారం రిటైల్ రంగం ఉపాధి వృద్ధికి దారితీసేందుకు సిద్ధంగా ఉందని తేలింది. ఈ రంగం విస్తరణకు 6.96 మిలియన్ల అదనపు కార్మికులు అవసరం. రిటైల్ రంగం తర్వాత, తయారీ రంగంలో 1.50 మిలియన్లు, విద్యలో 0.84 మిలియన్లు, ఆరోగ్య సేవల్లో 0.80 మిలియన్ల ఉద్యోగాలు సృష్టించబడతాయి.

### పెరగనున్న టెక్నాలజీ సంబంధిత ఉద్యోగాలు

భారతదేశ అభివృద్ధిలో ముఖ్యంగా అధునాతన సాంకేతిక నైపుణ్యాల పరంగా %ూ×% ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని సర్వీస్‌నౌ ఇండియా టెక్నాలజీ అండ్ బిజినెస్ సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ సుమీత్ మాథుర్ అన్నారు. నిపుణుల కోసం అధిక నాణ్యతగల అవకాశాలను సృష్టిస్తుందన్నారు. ఇది కాకుండా డిజిటల్ కెరీర్‌లను నిర్మించడంలో వారికి సహాయం చేస్తుందని వెల్లడించారు.

### కొత్తగా ఎన్ని పోస్టులంటే..

దీంతోపాటు సిస్టమ్స్ సాఫ్ట్‌వేర్ డెవలపర్లు (48,800 కొత్త ఉద్యోగాలు), డేటా ఇంజనీర్లు (48,500 కొత్త ఉద్యోగాలు) ఉన్నాయని చెప్పారు. వెబ్ డెవలపర్‌లు, డేటా అనలిస్ట్‌లు, సాఫ్ట్‌వేర్ టెస్టర్‌ల కోసం కూడా కొత్త అవకాశాలు సృష్టించబడతాయని తెలిపారు. (వరుసగా 48,500, 47,800, 45,300 పోస్ట్‌లుగా అంచనా వేయబడింది). ఇది కాకుండా ఈ నివేదిక ప్రకారం, డేటా ఇంటిగ్రేషన్ స్పెషలిస్ట్, డేటాబేస్ ఆర్కిటెక్ట్, డేటా సైంటిస్ట్, కంప్యూటర్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ మేనేజర్ వంటి పోస్టుల సంఖ్య 42,700 నుంచి 43,300కి పెరుగుతుందని అంచనా.

## ఫలితాలు నిరాశాజనకం.. కొనసాగుతున్న నష్టాలు.. సెన్సెక్స్ మరింత డౌన్..

డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ జీవన కాల కనిష్టానికి పడిపోవడం, విదేశీ మదుపర్లు చైనా వైపు నిధులు మళ్లిస్తుండడం, సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలు నిరాశాజనకంగా ఉండడంతో దేశీయ సూచీలు ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. ఫైనాన్స్, ఆటో సెక్టార్ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తడంతో దేశీయ సూచీలు నష్టాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం కూడా దేశీయ సూచీలు నష్టాల్లోనే కొనసాగుతన్నాయి. సెన్సెక్స్, నిఫ్టీతో పాటు పలు రంగాల సూచీలు నష్టాలను చవిచూస్తున్నాయి. మంగళవారం ముగింపు (78, 675)తో పోల్చుకుంటే దాదాపు 180 పాయింట్ల నష్టంతో 78, 495 వద్ద బుధవారం ఉదయం మొదలైన సెన్సెక్స్ మరో 200 పాయింట్లు కోల్పోయి 78, 253 వద్ద కనిష్టానికి చేరుకుంది. ఆ తర్వాత కొద్దిగా కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 256 పాయింట్ల నష్టంతో 78, 425 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ఒక దశలో 160 పాయింట్లకు పైగా నష్టపోయింది. ప్రస్తుతం 119 పాయింట్ల నష్టంతో 23, 764 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో జుబిలెంట్ ఫుడ్స్, రామ్‌కో సిమెంట్స్, ఎల్ అండ్ టీ టెక్నాలజీస్, యూపీఎల్ షేర్లు లాభాలు అందుకుంటున్నాయి. హిందుస్తాన్ ఏరోనాటిక్స్, మెట్రోపోలిస్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ ప్రస్తుతం 794 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 10 పాయింట్ల నష్టంతో ఉంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 84.39గా ఉంది.

# ఏపీలో జపాన్ విద్యా విధానం

జపాన్ బృందానికి మెమొంటో అందజేస్తున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య రామ్మోహన్‌రావు, వీసీ ఆచార్య గంగాధరరావు



**టోయామా యూనివర్సిటీతో ఒప్పందం**

**విద్య, అధ్యాపక, పరిశోధనలకు ప్రణాళికలు**

**ఏఎన్ యూలో సమావేశం.. హాజరైన ఆరు వర్సిటీల వీసీలు**

పెదకాకాని, నవంబరు 12 : ఆంధ్రప్రదేశ్‌లో జపాన్ విద్యా విధానం అమలు దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌తో జపానకు చెందిన టొయామా విశ్వవిద్యాలయంతో రాష్ట్ర ప్రభుత్వం 2015 చేసుకున్న ఒప్పందం తిరిగి తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో మంగళవారం గుంటూరు సమీపంలోని ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో జపాన బృందంతో ఏపీలోని ఆరు విశ్వవిద్యాలయాల ఉపకులపతులు సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా టోయామా యూనివర్సిటీతో ఆంధ్రప్రదేశ్‌లోని యూనివర్సిటీలు, విద్యార్థి, అధ్యాపక, పరిశోధన రంగాలలో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకునేందుకు అంగీకారం లభించింది. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్, పలు యూనివర్సిటీల వీసీలు తెలిపిన వివరాలను పరిశీలించిన జపాన్ ప్రతినిధుల బృందం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో 'కొలాబరేటివ్ డైలాగ్ ఆన్ ఎడ్యుకేషన్ బిట్వీన్ టోయామా ప్రీఫెక్చర్ అండ్ ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై జరిగిన చర్చలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి తాత్కాలిక చైర్మన్ ఆచార్య కే.రామ్మోహనరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో జపాన్ దేశ విద్యా విధానాన్ని కొనసాగించే క్రమంలో ఆయా రాష్ట్రాల్లో ఉన్న జపాన్ విద్య విధానంపై ఏపీలో అమలు చేసే అంశాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. 2047కి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. అందులో భాగంగా జపాన్ విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలుకు పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిపారు. జపనీస్ భాషపై ప్రత్యేక కోర్సును విద్యార్థులకు అందించాలని కూడా సూచించారన్నారు. నాగార్జున యూనివ ర్సిటీ వీసీ ఆచార్య కే.గంగాధర రావు మాట్లాడుతూ వర్సిటీ నుంచి ఇద్దరు విద్యార్థులు సుకుర సైన్స్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా టొయామ యూనివర్సిటీని సందర్శించి పలు అంశాల్లో నైపుణ్యాలు పెంచుకున్నార న్నారు. ఇంటర్నేషనల్ అఫైర్స్ డివిజన్ డైరెక్టర్ యూకో హొంగో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని వర్సిటీలతో ఒప్పందాలకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వచ్చే నెలలో టొయామా గవర్నర్ ఆంధ్రప్రదేశ్ పర్యటన ఉంటుందని ఆపర్యటనలో ఒప్పందాలను ఖరారు చేసుకోనున్నట్లు తెలిపారు. యూజీ, పీజీ, రీసెర్చ్, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫార్మసీవంటి కోర్సులపై దృష్టిసారిస్తామన్నారు. కార్యక్రమంలో ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ ఆచార్య ఉమామహేశ్వరిదేవి, ఇండస్ట్రి యల్ లొకేషన్ అండ్ ట్రేడ్ డివిజన్ లాజిస్టిక్ అండ్‌ట్రేడ్ డైరెక్టర్ హిదేహిస, ఇంటర్నేషనల్ అఫైర్స్ డివిజన్ సెక్షన్ చీఫ్ ఏఐ దోబు, ఇంటర్నేషనల్ రిలేషన్స్ మాజీ కోఆర్డినేటర్ దాసరి రమేష్, పద్మావతి మహిళా వర్సిటీ వీసీ ఆచార్య వెన్నం ఉమ, వెంకటేశ్వర యూనివర్సిటీ వీసీ ఆచార్య సిహెచ్. అప్పారావు, ఆంధ్ర యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్‌బాబు, జేఎన్టీ యూ అనంతపురం ఉపకులపతి ప్రొఫెసర్ హెచ్.సుదర్శన్‌రావు, జేఎ న్టీయూ కాకినాడ ఉపకులపతి ప్రొఫెసర్ కేవీఎస్‌డీ మురళీకృష్ణ, నాగార్జున యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య రత్నషీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహా చలం, ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ ఎ.కృష్ణసత్య, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.పద్మావతి, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య సిద్ధయ్య, ఆచార్య ప్రమీలారాణి, వెంకటేశ్వర యూనివ ర్సిటీ నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ రాజశేఖర్, ఇండో జపనీస్ కొలాబరేషన్ కన్సల్టెంట్ స్వాతి భగవత్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ మెట్రో రైల్‌పై శుభవార్త చెప్పిన మంత్రి నారాయణ



అమరావతి, నవంబర్ 13: విశాఖ మెట్రోల రైలుపై మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ శుభవార్త చెప్పారు. త్వరలోనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రారంభించనునున్నట్లు అసెంబ్లీ సాక్షిగా మంత్రి తెలిపారు. బుధవారం ఉదయం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవగా.. స్పీకర్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైల్‌పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఈ మేరకు సమాధానం ఇచ్చారు.

పట్నం నరేందర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడిన కేటీఆర్


2018లో మెట్రోరైల్ టెండర్‌ల వరకూ వెళ్లిపోయిందని.. అయితే విశాఖపట్నం ఓ ప్యాలెస్ కట్టుకోవడానికే పరిమితం అయ్యారని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. కోల్‌కతాలో మొత్తం మెట్రోకు కేంద్రం నిధులు ఇచ్చిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు విభజన చట్టంలో ఉందని ఎమ్మెల్యే వెల్లడించారు. మెట్రోరైల్ ఫస్ట్ ఫేజ్‌లో మరో ఆరు కిలోమీటర్లు పెంచితే మరింత ఉపయోగం ఉంటుందని బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు అభిప్రాయపడ్డారు. దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ.. విభజన చట్టం ప్రకారం ఫీజిబుల్ రిపోర్టు తయారు చేసి ఇవ్వమన్నారని.. 2015లో డీపీఆర్ తయారు చేసి ఇచ్చామని తెలిపారు. అప్పుడు మీడియం మెట్రో అన్నారని.. 2016లో పీపీపీ మాడల్‌లో చెప్పారన్నారు. న్యూ మెట్రో పాలసీ ప్రకారం ధరఖాస్తు చేయమని తరువాత చెప్పారని తెలిపారు. ఢిల్లీ మెట్రో అధికారులు విశాఖ, విజయవాడకు లైట్ మెట్రోను సిఫారస్సు చేశారన్నారు. గతంలో ఇచ్చిన టెండర్లను వైసీపీ ప్రభుత్వం 2019లో క్యాన్సిల్ చేసిందని అన్నారు. అప్పటి ప్రభుత్వానికి మెట్రో చేయాలనే ఉద్దేశమే లేదని విమర్శించారు. అయితే కేంద్రంతో మాట్లాడి కలకత్తా మోడల్‌లో మెట్రో ప్రాజెక్టును ముందుకు తీసుకువెళతామని స్పష్టం చేశారు.

**జగన్ తెలివి తక్కువ పని.. వైసీపీ ఎమ్మెల్యేల్లో అంతర్మథనం మొదలైందా**

విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌పై సమగ్ర రవాణా ప్రణాళికను (సీఎంపీ) సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ ప్రణాళికను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లుచెప్పారు. కేంద్రం నుంచి అనుమతి రాగానే ప్రాజెక్ట్ పనులు ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వం విశాఖ, విజయవాడకు మెట్రో రైల్ రాకుండా కక్షపూరితంగా పక్కన పెట్టేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు పొడిగించాలనే సాకుతో డీపీఆర్‌ను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెట్రో ప్రాజెక్ట్‌పై స్వయంగా కేంద్రమంత్రిని కలిసినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు కూడా ప్రధాని మోడీకి లేఖ రాశారన్నారు. విశాఖపట్నంలో మొత్తం 76.90 కిలో మీటర్ల మేర రెండు ఫేజ్‌లలో నాలుగు కారిడార్లలో మెట్రో నిర్మాణం చేపడతామని అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రకటించారు.

## మత్స్యగిరిపై వైభవంగా ధ్వజారోహణం

**మాఢవీధుల్లో స్వామిని ఊరేగిస్తున్న అర్చకులు**



వలిగొండ, : మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్టపైన స్వామివారి బ్రహ్మోత్సవాలు సోమవారం శాస్త్రోక్తంగా ఆరంభమయ్యాయి. గరుధ ధ్వజ ప్రతిష్ఠ, పల్లకి ధ్వజారోహణం, బలిప్రదానం, దేవతాహ్వానం, హోమక్రతువులు, భేరీ పూజా సోమవారం ఈ బ్రహ్మోత్సవాలకు నలుమూలల నుంచి ప్రజలు తరలిరాగా మత్స్యగిరికొండపై భక్తుల కోలాహలంతో బ్రహ్మోత్సవ సందడి నెలకొంది. లోక కల్యాణం విశ్వశాంతి కోసం ముక్కోటి దేవతలకు నిలయంగా మత్స్యాద్రి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. యాగశాలకు ద్వారతోరణార్చన జరిపి, ఆగమ శాస్త్రరీతిలో బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు ధ్వజారోహణ ఘట్టం జరిగింది. ముక్కోటి దేవతలను ఆహ్వానించడానికి శ్రీ మహావిష్ణువు వాహనమైన గరుడ్మంతుడిని ఆహ్వానించడానికి ధ్వజారోహణ తంతును అర్చకులు జరిపారు. స్వామివారి గర్భాలయం ముందు గరుత్మంతుడి చిత్రపటం వేసి ముగ్ధమనోహరంగా, శాస్త్ర బద్ధంగా అలంకరించారు. వేదమంత్రాలతో దేవతలను కొలిచి గరుత్మంతుడి పటాన్ని ధ్వజపతాకంపై చిత్రీకరించారు. గరుడ పతాకాన్ని ధ్వజస్తంభంపైకి ఎగురవేశారు. ఈ కార్యక్రమం రుత్వికులు, వేద పండితులు, అర్చకుల మంత్రోచ్ఛరణ, నాదస్వర సప్తరాగాల నడుమ సాగింది. ఈ నేపథ్యంలో గరుదుదునిని ఆహ్వానించడానికి గరుడ ముద్దను ఎగురవేశారు. ఈ గరుడ ప్రసాదం స్వీకరిస్తే సౌభాగ్యం, సంతానం కలుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం.

పల్లకి సేవ

స్వయంభూ నారసింహుడి స్వామి ప్రధాన గర్భాలయంలో ప్రత్యే క పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను ఆల యం నుంచి ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో స్వామివారిని అధిష్ఠింపజేసి, స్వామిని భుజాలపైన మోస్తూ తరలించారు. హరినామ స్తోత్రాలు పటిస్తూ స్వామివారి కొలనుచుట్టూ ప్రదక్షిణలు చేసి కల్యాణ వేదిక వద్దకు తరలించారు. పల్లకి సేవ నేత్రానందంగా సాగింది.

### భేరీ పూజ

మత్స్యగిరి బ్రహ్మోత్సవాలకు అష్టదిక్పాలకులను ఆహ్వానించడానికి సోమవారం రాత్రి భేరీ పూజా, దేవతాహ్వాన కార్యక్రమాలు జరిగాయి. సప్త స్వరాలు, ఇష్ట వాయిద్యాలతో దిక్పాలకులను ఆహ్వానించారు. శబ్ద బ్రహ్మం, మూలమంత్ర జపంతో ప్రధాన వాయిద్య భేరీని మోగించి కంకణధారణ చేయడం ఉత్సవ ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### హెూమం

శ్రీ లక్ష్మీనరసింహుడి ఉత్సవ అతిధులుగా 33 కోట్ల మంది దేవతలను ఆహ్వానించి వారిని పంచసూక్తాలతో సంతృప్తి పరిచే హవన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. క్షేత్ర వైభవం ఇనుమడింపజేస్తూ లక్ష్మీనారసింహుడి మూలమంత్ర జప పారాయణం చేశారు. కార్యక్రమంలో దేవాలయ ఈవో మోహనబాబు, రుత్వీకులు, అర్చక బృందం, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మత్స్యగిరి దేవస్థానం నూతన చైర్మనగా నరేషరెడ్డి

వలిగొండ మండలంలోని వెంకటపురం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కొమ్మరెడ్డి నరేష్‌రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం మత్స్యగిరి గుట్టపైన నూతన పాలక మండలి ధర్మకర్త దేవాదాయ ధర్మాదాయశాఖ భువనగిరి డివిజన పరిశీలకులు వెంకటలక్ష్మీ ప్రమాణస్వీకారం చేయించారు. ధర్మకర్తలుగా కొడితల కరుణాకర్, అరూరు వెంకటేష్, రేకల ప్రభాకర్, మైళ్ల అంజయ్య, బండి రవికుమార్, గుండు జగనమోహనరెడ్డి, అంబాల ఉషయ్య, ఈతప రాములు, జక్కుల కేతమ్మ, మైసోళ్ల వెంకటేషం, కొమిరే బాలేశ్వర్, కందుల శ్రీను, గజ్జెల అమరేందర్, ఎక్స్ తిఫీషియల్ సభ్యులు ప్రతాపురం శ్రీనివాసచార్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి స్వలాది మోహనబాబు, మాజీ ఎంపీపీ నూతి రమేషరాజు, జనార్ధనరెడ్డి నాయకులు అనంతరెడ్డి, రామ్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, వెంకటపాపిరెడ్డి, రవి, సత్తిరెడ్డి, ఉపేందర్, లింగయ్య, కొత్త వెంకటేశం, రాములు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంత పని చేశావు అంబటి.. లబోదిబోమంటున్న వైసీపీ!



వైసీపీలో మిగతా నేతలకూ, మాజీ మంత్రి అంబటి రాంబాబుకీ ఒక తేడా ఉంది. ఆయన తాను రైట్ అనుకున్నది చేసి తీరతారు. రాంగ్ అయితే రాంగ్ అనే చెబుతారు. అంతే తప్ప.. ఎవరు ఏమనుకుంటారో అని ఆలోచించరు. ఇలాంటి మనస్తత్వం ఉన్న ఆయన.. తాజాగా ఓ పని చేశారు. వైసీపీ తాలూకు వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసేలా చేశారు. ఇందుకు ఆయనే దగ్గరుండి సహకరించారు. ఇదే ఇప్పుడు వైసీపీ నేతలు తలలు పట్టుకునేలా చేస్తోంది.

ఏం జరిగింది?


కొన్ని రోజులుగా ఏపీ పోలీసులు ఒక సోషల్ మీడియా వ్యక్తి కోసం వెతుకుతున్నారు. అతను వైసీపీ తరపున సోషల్ మీడియాలో పనిచేస్తూ.. అసభ్యకర పోస్టులు పెడుతున్నాడు. ఏఖంగా హొంమంత్రి అనితపై పోస్టులు పెట్టాడు. అతను పల్నాడు జిల్లా నకరికల్లుకు చెందిన వైసీపీ కార్యకర్త రాజశేఖర్‌రెడ్డి అని పోలీసులు కనిపెట్టారు. అతనిపై నూజివీడులో కేసు నమోదు చేసి.. కొన్ని రోజులుగా వెతుకుతున్నారు. అంతలోనే అతను ఊహించనిది జరిగింది. రాజశేఖర్ రెడ్డి తాజాగా.. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటికి వెళ్లాడు. ఈ విషయం పోలీసులకు తెలియదు. కానీ అంబటి రాంబాబు.. మంగళవారం దీనిపై స్పందించారు. రాజశేఖర్ తన ఇంట్లోనే ఉన్నాడనీ, కచ్చితమైన ఆధారాలు ఉంటే.. వచ్చి అరెస్టు చేసుకోవచ్చని తెలిపారు. ఇంతలా క్లూ ఇచ్చాక పోలీసులు ఆగుతారా.. బుధవారం గుంటూరులో ఉన్న అంబటి రాంబాబు ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో రాజశేఖర్ అక్కడే ఉన్నాడు. రాంబాబుకి ఆధారాలను చూపించిన పోలీసులు.. రాజశేఖర్‌ను అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లారు. అంబటి రాంబాబు తనను కాపాడతారని రాజశేఖర్ అనుకుంటే.. అందుకు రివర్సులో జరిగింది. కూటమి ప్రభుత్వానికి అంబటి రాంబాబు సహకరించినట్లు అయ్యిందనే వార్తలొస్తున్నాయి. వైసీపీ నేతలు, కార్యకర్తలు.. ఇలా ఎందుకు చేశారని తలలు పట్టుకుంటున్నారు. మనమే ఇలా చేస్తే, ఇక పాలక పక్షం అరెస్టుల జోరు పెంచదా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ అంబటి మాత్రం అరెస్టుపై స్పందించలేదు. తాను సరైన పనే చేశానని ఆయన భావిస్తున్నట్లు సమాచారం.

## సన్నీలియోన్: ఇంతందం వెనక

# అంత ఘాటు స్టోరి



నేడు బాలీవుడ్ తారలకు ధీటుగా అడల్ట్ ఇండస్ట్రీ నుంచి వచ్చి స్థిరపడిన మేటి ప్రతిభావంతురాలిగా నిరూపించుకుంది. టాప్ మోడల్ కం శృంగార నాయిక సన్నీలియోన్ లైఫ్ జర్నీ గురించి పరిచయం చేయాల్సిన పని లేదు. కానీ సన్నీలియోన్ జీవితంలో ఒకానొక దశలో నిరాశ, నిస్పృహలు, విజయాలు, అపజయాలు, చివరికి స్థిరమైన జీవితం కోసం పోరాటం ఇవన్నీ ఆశ్చర్యపరుస్తాయి. నేడు బాలీవుడ్ తారలకు ధీటుగా అడల్ట్ ఇండస్ట్రీ నుంచి వచ్చి స్థిరపడిన మేటి ప్రతిభావంతురాలిగా నిరూపించుకుంది. నటిగా, మోడల్ గా, ఎంటర్ ప్రెన్యూర్‌గా ఎదిగింది. సన్నీలియోన్ గతంలోకి వెళితే ఈ కథ ప్రతిసారీ కొత్తగా వింతగా అనిపించక మానదు. సన్నీలియోన్ భారతీయ సంతతికి చెందిన సినీనటి. తండ్రి టిబెట్ లో పుట్టిన సిక్కు మతస్థుడైనా ఆయన ఢిల్లీలో పెరిగాడు. ఈమె తల్లి హిమాచల్ ప్రదేశ్ వాస్తవ్యురాలు. 1981 మే 13 న జన్మించిన ఈమె అసలు పేరు కరేన్ మల్హోత్రా. ఈమె పుట్టక ముందే తల్లిదండ్రులు కెనడా దేశంలో స్థిరపడ్డారు. సన్నీలియోన్ చిన్నతనంలో పాటలు పాడటం, డాన్స్ చేయడం, హార్స్ రైడింగ్, కుక్క పిల్లలని ఇష్ట పడేది. చిన్నతనం నుండి సన్నీలియోన్ స్వేచ్ఛగానే పెరిగింది. పదకొండు ఏళ్ల వయసులో తన బాయ్ ఫ్రెండ్ తొలి ముద్దును రుచిచూసింది. పద్నాలుగేళ్ళ వయసులో నానమ్మ ఒత్తిడి మేరకు కుమార్తెను తీసుకొని తల్లిదండ్రులు కాలిఫోర్నియాకు వెళ్ళారు. పదహారేళ్ళ వయసులో తన బాయ్ ఫ్రెండ్ కు కన్యత్వాన్ని అర్పించిన సన్నీలియోన్ పద్దెనిమిదేళ్ళ వయసులో తాను బై సెక్సువల్ అని గుర్తించింది. కెనడా టు అమెరికా సన్నీలియోన్ ప్రయాణం ఆసక్తికరమైనది. యుక్తవయసుకు వచ్చిన సన్నీలియోన్ మోడల్ గా ఎదగాలనుకుంది. 1999 లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి పీడియాట్రిక్ నర్సుగా శిక్షణ తీసుకుంది. ఈ దశలో వివస్త్రగ అవుతూ నాట్యం చేసే మరో యువతి పరిచయమైంది. తన ద్వార్ జాన్ స్టెవెన్స్ అనే ఏజెంట్ పరిచయమయ్యాడు. అతని ద్వారా అడల్ట్ పత్రిక అయిన పెంట్ హౌస్ లో పనిచేసే -జె అలెన్- ను ముఖాముఖి కలిసిన తర్వాత అడల్ట్ ఇండస్ట్రీ పై అపోహలు తొలగిపోయాయి. క్రమేణా అడల్ట్ ప్రపంచానికి చేరువైంది. హై సొసైటి, స్వాంక్, లెగ్ వరల్డ్, హస్లర్, క్లబ ఇంటర్నేషనల్ వంటి అడల్ట్ పత్రికల్లో పూర్తి నగ్నంగా ఫోజులిచ్చింది. 2003 సంవత్సరానికి %-%పెంట్ హౌస్ పెట్ ఆఫ్ ది ఇయర్- అవార్డును గెల్చుకొంది. థమన్ 2005 లో నీలి చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించి నటిగా ఎ.వి.యన్ అలల్ట్ ఇండస్ట్రీ అవార్డు సాధించింది. తర్వాత స్వయంగా ప్రొడక్షన్ కంపెనీ ప్రారంభించింది. తర్వాత అడల్ట్ పరిశ్రమను వదులుకునేందుకు ప్రయత్నించింది. 2011 లో జరిగిన బిగ్ బాస్ 5 వంటి రియాలిటీ షోలో పాల్గొన్న సన్నీలియోన్ బాలీవుడ్ నటిగా అవకాశం అందుకుంది. జిస్మ్ 2 ఈమె మొదటి హిందీ చిత్రం. సన్నీ లియోన్ నీలి చిత్రాలకు స్వస్తి చెప్పి బాలీవుడ్ సినిమా దర్శకురాలు, నిర్మాత అయిన పూజాభట్ నిర్మించిన జిస్మ్ 2 లో ప్రధాన ప్రాత పోషించింది. రాగిణి %వీమీ% 2 అనే మరో బాలీవుడ్ చిత్రంలో నటించింది. మంచు మనోజ్ హీరోగా నటించిన కరెంట్ తీగ అనే తెలుగు చిత్రంలో కూడా నటించింది. ఏక్ పహేలీ లీల, కుచ్ కుచ్ లోచా హై సహా పలు చిత్రాల్లో నటించింది. కండోం ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసడర్ గాను కనిపించిన సన్నీ శృంగార రస చిత్రాల నాయికగాను బాలీవుడ్ లో కనిపించింది. ఆరంభం అవమానాలను ఎదుర్కొన్న కాలక్రమేణా తన సత్తా చాటి అందరినీ పక్కకు నెట్టగలిగింది. ఇప్పుడు సన్నీ సుస్థిరమైన సంసార జీవనంలో కొనసాగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా సన్నీ లియోన్ కు మిలియన్లలో అభిమానులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. సోషల్ మీడియాలలో తనను అనుసరించేవారి సంఖ్య అసంఖ్యాకంగా ఉంది.





# శ్రద్ధా బికినీ దెబ్బకు మూగవోయిన సెలయేరు

యోలో అంటూ సాగే పాటను తెలుగు వెర్షన్ పాడేందుకు డీఎస్పీ అవకాశం కల్పించాడని తెలిపింది చాలా కాలంగా చడీ చప్పుడు లేకుండా సైలెంట్ గా ఉంది శ్రద్ధా దాస్. అప్పట్లో -గుంటూరు టాకీస్-లో మాఫియా రాణిగా ఫన్ రైడ్ ఉన్న రోల్ తో ఆకట్టుకున్న ఈ బ్యూటీ ఆ తర్వాత చెప్పుకోదగ్గ సినిమాల్లో కనిపించలేదు. అయితే తెలుగు బుల్లితెరపైనా కొన్నాళ్ల పాటు కనిపించింది. కానీ ఇటీవల ఎందుకనో సినిమాల్లో ఆశించిన ఛాన్సుల్లేవ్. మొన్నటికి మొన్న సూర్య -కంగువ- కోసం ఒక పాట పాడి ఆశ్చర్యపరిచింది. అసలు ఈ అవకాశం ఎవరిచ్చారు? ఎలా వచ్చింది? అంటూ ఆరాలు తీశారు కొందరు. తనను పిలిచి డిఎస్పీ అవకాశం కల్పించాడంటూ శ్రద్ధా మురిపెంగా చెప్పుకుంది. యోలో అంటూ సాగే పాటను తెలుగు వెర్షన్ పాడేందుకు డీఎస్పీ అవకాశం కల్పించాడని తెలిపింది. పాట యావరేజ్ గానే ఉన్నా శ్రద్ధా హస్కీ వాయిస్ ఆకట్టుకుంది. శ్రద్ధా మునుముందు కూడా పాడతానని కూడా చెప్పింది. -హైదరాబాద్‌లోని డిఎస్‌పి కచేరీలో నేను ఎందుకు ప్రదర్శన ఇచ్చానో అని అందరూ ఆశ్చర్యపోయారు. కొద్ది రోజుల తర్వాత కంగువలో యోలో పాడింది నేనేనని ప్రజలు గ్రహించారు. నేను పాడటాన్ని ఇష్టపడ్డాను..సినిమాకు ఏదో ఒక విభాగంలో పని చేయడం చాలా ఇష్టం అని శ్రద్ధా చెప్పింది. శ్రద్ధతో పాటు డీఎస్పీ, సాగర్ కూడా ఈ పాట పాడారు. శివ దర్శకత్వం వహించిన కంగువ చిత్రాన్ని జ్ఞానవేల్ రాజా భారీ ఎత్తున నిర్మించారు. - థమన్ దశాబ్దం క్రితం తన కెరీర్‌ని ప్రారంభించిన శ్రద్ధా ఇప్పటికీ అవకాశాలొస్తున్నాయని కూడా తెలిపింది. భవిష్యత్తులో గాయనిగాను, మరిన్ని పాటలు పాడేందుకు ఇష్టపడతానని చెప్పింది. మరోవైపు శ్రద్ధా దాస్ వీలున్న ప్రతిసారీ వేడెక్కించే ఫోటోషూట్లతో మతులు చెడగొడుతోంది. తాజాగా శ్రద్ధా షేర్ చేసిన థీమ్ బేస్డ్ ఫోటోషూట్ యువతరంలో వైరల్ గా మారుతోంది. గలగల పారే సెలయేటి గట్టున సాలిడ్ రాక్ పై శ్రద్ధా మతి చెడే రీతిలో ఫోజులిచ్చింది. తనలోని గ్లామర్ యాంగిల్ ని ఎలివేట్ చేస్తూ బోల్డ్ అవతార్ ని ప్రెజెంట్ చేసింది. ముఖ్యంగా తన థై అందాలను దాచుకోకుండా బహిర్గతం చేసింది. బికినీ థై స్లిట్ దుస్తుల్లో అందాలు ఆరబోసింది. ఇది చూశాక.. సెలయేటి గట్టున గ్లామరస్ డాళ్ ఎవరో? అంటూ అభిమానులు దీనిపై కామెంట్లు చేస్తున్నారు.

# ఫస్ట్ సింగిల్ అప్డేట్.. 'బుజ్జి తల్లి' ప్రేమ కౌగిలిలో 'తండేల్' రాజు!




ఇటీవలే రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేసిన మేకర్స్.. మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభించడానికి రెడీ అయ్యారు. యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ "తండేల్". చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ లవ్ అండ్ యాక్షన్ డ్రామాలో నేచురల్ బ్యూటీ సాయి పల్లవి హీరోయిన్ గా నటించింది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టైటిల్ గ్లింప్స్, టీజర్ లకు ఆడియన్స్ నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఇటీవలే రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేసిన మేకర్స్.. మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభించడానికి రెడీ అయ్యారు. తాజాగా ఫస్ట్ ఫస్ట్ సింగిల్ అప్డేట్ అందించారు. 'తండేల్' సినిమాలోని 'బుజ్జి తల్లి' అనే పాటను ఈ నెల నవంబర్‌లో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించారు. ఈ సందర్భంగా 'ఇది మీ హృదయాలను తాకే ప్రేమ కెరటంలా ఉంటుంది' అంటూ ఓ బ్యూటిఫుల్ సాంగ్ పోస్టర్ ను పంచుకున్నారు. ఇందులో సాయి పల్లవి నాగ చైతన్యను ఆప్యాయంగా కౌగిలించుకుని కనిపిస్తోంది. చైతూ పేస్ కనిపించనప్పటికీ, ఈ ఫొటో ఇద్దరి మధ్య గాఢమైన ప్రేమ బంధాన్ని తెలియజేస్తోంది. ఇది హీరో హీరోయిన్ల మధ్య డీప్ ఎమోషనల్ కనెక్షన్ ను సూచిస్తోంది. 'తండేల్' మూవీకి నేషనల్ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్ రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారు. 'బుజ్జి తల్లి' సాంగ్ కోసం ఒక బ్యూటిఫుల్ రొమాంటిక్ మెలోడీ ట్యూన్ ని కంపోజ్ చేసినట్లు తెలుస్తోంది. నవంబర్ 23న నాగచైతన్య బర్త్ డే స్పెషల్ గా ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేసే అవకాశం ఉంది. ఆల్రెడీ బయటకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాకి మంచి బజ్ తెచ్చిపెట్టింది. డీఎస్పీ ఈ చిత్రానికి చార్ట్ బస్టర్ ఆల్బమ్ ఇచ్చారని, కచ్చితంగా సినిమా మ్యూజికల్ హిట్ అవుతుందని ఇన్సైడ్ టాక్ వినిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలోని డి. మచ్చిలేశం గ్రామంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా 'తండేల్' సినిమా రూపొందుతోంది. ఇది లవ్, యాక్షన్, డ్రామా, అడ్రినలిన్ మూమెంట్స్ యొక్క అద్భుతమైన సమ్మేళనంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. 'లవ్ స్టోరీ' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాగచైతన్య - సాయి పల్లవి కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'తండేల్' చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్ పై బన్నీ వాస్ భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్యామ్‌దత్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తుండగా.. శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 7వ తేదీన వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా థియేటర్లలో విడుదల చేయనున్నారు.




## దేవిశ్రీ ఇంటెన్స్ బీజీఎమ్.. ఇంట్రెస్టింగ్ గా

# శేఖర్ కమ్ముల 'కుబేర' గ్లింప్స్!

ఇప్పటికే రిలీజైన ఈ మూవీ పోస్టర్లు, టైటిల్ గ్లింప్స్ కు ఆడియన్స్ నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్, కింగ్ అక్కినేని నాగార్జున కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న క్రేజీ మల్టీస్టారర్ మూవీ "కుబేర". నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే రిలీజైన ఈ మూవీ పోస్టర్లు, టైటిల్ గ్లింప్స్ కు ఆడియన్స్ నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో తాజాగా సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ సినిమా గ్లింప్స్ ను రిలీజ్ చేసి, చిత్ర బృందానికి బెస్ట్ విషెస్ అందజేశారు. ఒక్క డైలాగు కూడా లేకుండా 52 సెకండ్ల నిడివితో కట్ చేసిన ఈ గ్లింప్స్ 'కుబేర' వరల్డ్ లోకి తీసుకెళ్తుంది. ధనుష్ మురికివాడలలో నిరాడంబరమైన జీవితాన్ని గడుపుతున్న బిచ్చగాడి గెటప్ లో చేతిలో ఒక కుక్క పిల్లను పట్టుకొని నవ్వుతూ కనిపించడంతో ఈ వీడియో ప్రారంభం అవుతుంది. నాగార్జున ఏదో ఆలోచిస్తూ ముంబై బీచ్ లో నడుస్తూ, ఆ తర్వాత తన భార్యా కూతురితో సంతోషంగా గడుపుతూ కనిపించారు. బాలీవుడ్ నటుడు జిమ్ సర్భ్ ఒక బిలియనీర్ బిజినెస్ మ్యాన్ గా కనిపిస్తాడు. అలానే రష్మిక మందన్న మధ్యతరగతి యువతిగా కనిపించింది. చివర్లో ధనుష్ తెల్లని లుంగీ, చొక్కా ధరించి సంప్రదాయమైన లుక్ లో కనిపించడంతో ఈ వీడియో ఎండ్ అవుతుంది. 'కుబేర' గ్లింప్స్ లో ధనుష్, నాగ్, రష్మిక మందన్న, జిమ్ సర్భ్.. ఇలా మెయిన్ క్యారెక్టర్స్ అంతా ఇలా ఒకరి తర్వాత ఒకరు కనిపిస్తూ, పరిస్థితులకు తగ్గట్లుగా ఫేస్ లలో రకరకాల ఎక్స్ ప్రెషన్స్ చూపించారు. అందరూ జీవితంలో ఏదో అసంతృప్తితో పోరాడుతున్నట్లుగా, దేని కోసమో ఆరాటపడుతున్నట్లుగా కనిపించారు. కథేంటనేది రివీల్ చెయ్యకుండా, కథంతా డబ్బు చుట్టూనే తిరుగుతుందని హింట్ ఇస్తూ.. ప్రధాన పాత్రల క్యారక్టర్ ఆర్క్ పై దృష్టి సారించేలా 'కుబేర' గ్లింప్స్ ను కట్ చేసారు శేఖర్ కమ్ముల. సెన్సిబుల్ డైరెక్టర్ గా పేరున్న ఆయన.. ఈసారి మనుషులు, డబ్బుకు మధ్య నడిచే భావోద్వేగాలను తెర మీదకు తీసుకొస్తున్నట్లు అర్థమవుతోంది. తన గత చిత్రాలకు పూర్తి భిన్నమైన జోనర్ లో కమర్షియల్ బ్యాక్‌డ్రాప్‌లో వైవిధ్యమైన కథను చెప్పబోతున్నట్లు ఈ గ్లింప్స్ ను బట్టి తెలుస్తోంది.'కుబేర' గ్లింప్స్ లో దేవిశ్రీ ప్రసాద్ బ్యాగ్రౌండ్ స్కోర్ హైలైట్ గా నిలిచింది. పాత్రల్లోని ఎమోషన్స్ ను క్యారీ చేసేలా, ఇంటెన్స్ బీజీఎమ్ ను కంపోజ్ చేసారు డీఎస్పీ. ఎలాంటి డైలాగ్స్ లేకపోయినా, తన మ్యూజిక్ తో ఆ లోటు కనిపించకుండా కథలో లీనమయ్యేలా చేసారు. నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్ గా ఉన్నాయి. మొత్తం మీద అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్, డ్రామా, విజువల్స్ కలయికగా వచ్చిన ఈ గ్లింప్స్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేస్తోంది. ఎలాంటి కథను చెప్పబోతున్నారో అనే ఆసక్తిని కలిగిస్తోంది. అందుకే ఒప్పుకున్నా - థమన్ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ (ఆసియన్ గ్రూప్ యూనిట్), అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్ పై సునీల్ నారంగ్, పుస్కర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమిళం, తెలుగు, హిందీలలో రూపొందుతున్న ఈ సినిమాని ఇతర ప్రధాన భాషల్లోనూ విడుదల చేయనున్నారు. రిలీజ్ ఎప్పుడనేది చెప్పలేదు కానీ, "కుబేర" మూవీ వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559